TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 47 | శనివారం 11-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ఆన్‌లైన్‌లో బాలల అశ్లీల దృశ్యాలు

**చాదర్‌ఘాట్, అమీర్‌పేట అక్టోబరు 10:**

చిన్నపిల్లల అశ్లీల దృశ్యాలను ఆన్‌లైన్‌లో షేర్ చేసిన ఇద్దరు వ్యక్తులపై చాదర్‌ఘాట్, డబీర్‌పుర పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. చంచల్‌గూడకు చెందిన మహ్మద్ హుస్సేన్ (34), ఆజాంపురకు చెందిన సయ్యద్ జమీల్ (32)లు చిన్నపిల్లల అశ్లీల దృశ్యాలను ఆన్‌లైన్‌లో, సోషల్ మీడియాలో షేర్ చేసినట్లు సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. నగరంలోని పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని, చిన్నపిల్లలకు సంబంధించిన అశ్లీల దృశ్యాలను, అసభ్యకర పోస్టులను ఆన్‌లైన్‌లో, సోషల్ మీడియాలో షేర్ చేయడం, చూడడం చట్టరీత్యా నేరమని మలక్‌పేట ఏసీపీ సుబ్బిరామిరెడ్డి తెలిపారు. ఇలాంటి నేరాలకు సంబంధించిన సమాచారంపై చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్ ఎన్‌సీఆర్‌బీ, తదితర సంస్థలు నిఘా పెట్టి, స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తాయని, అటువంటి వ్యక్తులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇద్దరు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారిపై షీట్స్ తెరవనున్నట్లు వెల్లడించారు.

## మల్కాజిగిరి నర్సింహస్వామి ఆలయ భూములపై విచారణ జరిపించాలి



**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలోని మల్కాజిగిరి జయగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ భూములను ఒక కాంట్రాక్టరు పేరు మీద రిజిస్టర్ చేసిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్(ఎఫ్‌జీజీ) కోరింది. ఎఫ్‌జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. 2003లో ఈ భూములను ఓ కాంట్రాక్టర్‌కు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని లేఖలో తెలిపారు. దీనిపై విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ విచారణ జరిపి, 2014లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని, అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ సూచించారని వివరించారు. అయితే నాటి ప్రభుత్వం ఆ నివేదికను పక్కన పెట్టిందని, ఇప్పుడు ఆ భూముల్లో భవన నిర్మాణాలు మొదలయ్యాయని, సమగ్ర విచారణ జరిపించి, ఆలయ భూములను పరిరక్షించాలన్నారు.

# ఉప ఎన్నికలో గెలుపే మోదీకి బహుమతి

### జూబ్లీహిల్స్‌లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకుందాం

### నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పిలుపు

### రెండు, మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడి

### బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ అసలు రంగు బయటపడింది: లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబరు 10:** హైదరాబాద్ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు. నగరవాసులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ఆ రెండు పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు లేదన్నారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని.. ప్రధాని మోదీకి బహుమతిగా ఇద్దామని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య చీకటి ఒప్పందాలున్నాయని, వాటిని ఎండగట్టాలని, సమష్టి కృషితో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని చెప్పారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు అధ్యక్షతన.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి భాగ్యనగరంలోని 8 జిల్లాల ప్రధాన నాయకులతో సమావేశం జరిగింది. ఇందులో పార్టీ బలోపేతం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై రాంచందర్‌రావు దిశానిర్దేశం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని.. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌ను వరల్డ్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కారు విషాదనగరంగా మార్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నగర అభివృద్ధిని పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రధా న మార్గాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్ల నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మ్యాన్‌హోల్‌లో పడి పిల్లలు మృతిచెందిన ఘటనలను చూశామని.. రామంతాపూర్‌లో విద్యుత్తు షాక్‌తో ఆరుగురు మృతిచెందారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగానే జరిగాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆర్టీసీ కార్మికుల్లో కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారని.. కాంగ్రెస్ సర్కారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూనే మరోవైపు బస్సు చార్జీలు పెంచిందని విమర్శించారు. బస్ చార్జీలు పెంచి సామాన్యులు, పేదలపై భారం మోపడం ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నించారు. ఇటీవల నగరంలో ముస్లిం ఖబ్రస్థాన్ ఏర్పాటుకు రక్షణ శాఖ భూములను కట్టబెట్టే ప్రయత్నాలు జరిగాయని.. ఇది దారుణం అని అన్నారు. కాగా.. రాంచందర్‌రావు, శనివారం ఢిల్లీ వెళ్లనున్నారు. పార్టీ రాష్ట్ర కమిటీలో మరికొంత మందికి అవకాశం కల్పించే అంశంపై ఆయన, జాతీయ నాయకత్వం అనుమతి కోరనున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. కాగా, జుబ్లీహిల్స్ అభ్యర్థికి సంబంధించి ముగ్గురి పేర్లతో రాష్ట్రపార్టీ, జాతీయ నాయకత్వానికి జాబితాను నివేదించింది. లంకల దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేనిల పేర్లు ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం. పార్టీ అభ్యర్థిని ఆదివారం ప్రకటించనున్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి.

**రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఏది?**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు బయటపడిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ రిజర్వేషన్ల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మరోసారి రుజువైందన్నారు. రిజర్వేషన్ల అంశం న్యాయసమీక్షకు వెళుతుందని తెలిసినా.. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరించారని, దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది, సీఎం రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. శుక్రవారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ మాటిచ్చిందని.. ఎందుకు అమలు చేయలేకపోతున్నారో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని హామీ ఇచ్చారని.. ఆ మేరకు జిల్లా పేరును ఎందుకు మార్చడం లేదని ఆయన ప్రశ్నించారు.

## జోర్డాన్‌లో చిక్కుకున్న వలస కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలి

### సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ తీసుకోవాలి: హరీశ్‌రావు



**సిద్ధిపేట/హైదరాబాద్, అక్టోబరు 10:**

జోర్డాన్‌లో చిక్కుకున్న తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది వలస కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఉపాధి కోసం వెళ్లి వివిధ దేశాల్లో చిక్కుకున్న వలస కార్మికుల ఆవేదనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్ధిపేట జిల్లాలకు చెందిన కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని తెలిపారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో వలసలు తిరిగి మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నదని ప్రశ్నించారు? సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి జోర్డాన్‌లో ఉన్న కార్మికులను వెంటనే తెలంగాణకు రప్పించేందుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## హైకోర్టు స్టేకు నిరసనగా 14న తెలంగాణ బంద్

### అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలి

### మిలియన్ మార్చ్ తరహాలో బీసీ ఉద్యమానికి కార్యాచరణ: ఆర్.కృష్ణయ్య

### రాజ్యాధికారంతోనే బీసీల సమస్యల పరిష్కారం: మధుసూదనాచారి



**బర్కత్‌పుర/రాంనగర్/పంజాగుట్ట/హైదరాబాద్, అక్టోబరు 10**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ అన్ని బీసీ సంఘాలతో కలిసి ఈ నెల 14న రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో 22 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్‌తో కలిసి ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల సాధన ఇప్పుడు ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. మి లియన్ మార్చ్ తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని, శాంతియుతంగా ఈ ఉద్యమం చేపడతామన్నారు. ఇటు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో, విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల సమావేశాల్లోనూ ఇదే విషయమై ఆయన మాట్లాడారు. మధుసూదనాచారి మాట్లాడుతూ.. బీసీలు బిచ్చగాళ్లు కాదని.. వాటాదారులనే వాస్తవాన్ని పాలకులు గ్రహించాలన్నారు. రాజ్యాధికారంతోనే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. 42శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేను నిరసిస్తూ ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులను దిగ్బంధం చేయాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. మీడియాతో జాజుల మాట్లాడుతూ.. శనివారం మధ్యాహ్నం బంజారాహిల్స్ కళింగభవన్‌లో అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాల నేతలు, మేధావులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.

# అంజన్ అలక.. బుజ్జగింపు!

- జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోవడంతో ఆగ్రహం.. స్థానికుడే అభ్యర్థి అన్నది వంక మాత్రమే
- కామారెడ్డి, మల్కాజిగిరిలో స్థానికేతరుడు పోటీ చేయలేదా? - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎక్కడైనా పోటీ చేయొచ్చు: అంజన్‌కుమార్
- వెంటనే అంజన్ కార్యాలయానికి మీనాక్షి, మంత్రులు పొన్నం, వివేక్
- బుజ్జగింపు.. మెత్తబడ్డ అంజన్



**హైదరాబాద్, అక్టోబరు 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక.. ఆశావహులను అసంతృప్తికి గురిచేసింది. తమకు టికెట్ దక్కనందుకు వారు అలకబూనడంతో అధిష్ఠానం ప్రతినిధులు రంగంలోకి దిగి బుజ్జగించాల్సి వచ్చింది. ప్రధానంగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అలకబూనడం పార్టీని ఆందోళనకు గురిచేసింది. తనకు టికెట్ దక్కకపోవడంపై శుక్రవారం ఉదయం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అంజన్‌కుమార్.. కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానంటూ బాంబు పేల్చారు. దీంతో అప్రత్తమైన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయన కార్యాలయానికి వెళ్లి బుజ్జగించారు. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై సర్వేలు నిర్వహిస్తున్నప్పుడే.. టికెట్ తనకే ఇవ్వాలని, గెలిచాక మంత్రి పదవీ ఇవ్వాలని అంజన్‌కుమార్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం నియోజకవర్గ ఓటర్లకు హామీలిస్తూ అంజన్‌కుమార్ పేరిట పోస్టర్లు వెలిశాయి. టికెట్ రేసులో ఆయన చివరిదాకా పోటీ పడ్డారు. అయితే పలు అంశాల ఆధారంగా అధిష్ఠానం.. నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా బుధవారం ప్రకటించింది. దీనిపై గురువారం మౌనంగానే ఉన్న అంజన్‌కుమార్.. శుక్రవారం తన అసంతృప్తిని బయటపెట్టారు. తన కార్యాలయంలో అంజన్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఫలానా అభ్యర్థిని నిర్ణయిస్తున్నట్లుగా తనకు మాట వరసకైనా చెప్పలేదన్నారు. గతంలో ఒకాయన కామారెడ్డి, మల్కాజిగిరిలో పోటీ చేసినప్పుడు రాని లోకల్, నాన్‌లోకల్ సమస్య.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తాను ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చునని చెప్పారు. స్థానిక అభ్యర్థి అన్నది ఒక వంక మాత్రమేనన్నారు. తనకు టికెట్ రాకుండా చేసిందెవరో తర్వాత చెబుతానన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పని చేశానని, కనీసం జూబ్లీహిల్స్ కమిటీలోకి కూడా తనను తీసుకోలేదని తప్పుబట్టారు. ఒరిజినల్ కాంగ్రెస్ నేతలకు రెండొందల శాతం అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. దీంతో విషయం తెలుసుకున్న మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి.. అంజన్ కార్యాలయానికి వెళ్లి ఇది అధిష్ఠానం నిర్ణయమని చెప్పారు. భవిష్యత్తులో ప్రాధాన్యం ఇస్తామని నచ్చజెప్పారు. మీనాక్షి బుజ్జగింపుతో మెత్తబడ్డ అంజన్.. మధ్యాహ్నానికి అలక వీడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ చర్యలతో తాను మనస్తాపానికి గురయ్యానని, కానీ.. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తనకు ముఖ్యమని అన్నారు. అయితే పార్టీ కష్టకాలం లో వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కన పెడతారా అని ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అంజన్‌కుమార్‌యాదవ్.. అప్పుడు గెలిచి ఉంటే మంత్రి అయ్యేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లే

### - కల్వకుంట్ల కవిత విమర్శలు, పోరాట పిలుపు



**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**

హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి కార్యకలాపాలకు కొత్త ఊపిరి పోసేలా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ జాగృతిలో చేరడం అంటే బతుకమ్మ ఆడినట్లే కానీ చేతుల్లో పూలు కాకుండా పిడికిలెత్తిన పోరాట స్ఫూర్తి ఉండాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో పలు జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలకు కవిత కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తోందని మండిపడ్డారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు**

కవిత మాట్లాడుతూ ఆడబిడ్డలకు నెలకు 2,500 రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పుడు పూర్తిగా మౌనం వహిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ కిట్ నిలిచిపోయిందనీ, ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లే మహిళలు ఇప్పుడు ఖాళీ చేతులతో తిరుగుతున్నారని విమర్శించారు. పేదింటి అమ్మాయిల వివాహానికి తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఎక్కడుందని ప్రశ్నించారు. ఉద్యోగాల అంశంపై కూడా ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పిన ప్రభుత్వం, ఈరోజు ఒక్క ఉద్యోగాన్నీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు.

**జాగృతి అంటే పోరాటం.. కవిత హెచ్చరిక**

బీసీ బిల్లు తేవాలని, అందుకోసం జాగృతి తరఫున ప్రజా పోరాటాలు ప్రారంభిస్తామని తెలిపారు. జాగృతి అంటేనే పోరాట జెండా, జాగృతి అంటేనే విప్లవ ధ్వజం అని కవిత వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ సంస్థ శాంతియుతమైనా కానీ గట్టిగానే పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రశ్నించడమే నిజమైన తెలంగాణ ఆత్మ అని చెప్పారు. "జాగృతిలో చేరడమంటే కేవలం సభ్యత్వం కాదు, హక్కుల కోసం గట్టిగా నిలబడే ధైర్యం" అని నేతలను ఉత్సాహపరిచారు. పథకాలను నిలిపేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించండి, మాట తప్పిందంటే గట్టిగా అడగండి అంటూ పిలుపునిచ్చారు.

## ఒత్తిడిలో ఆత్మహత్యలు పెరుగుతున్న యువత

### - వైద్య నిపుణుల హెచ్చరిక



**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**

పోటీ పరీక్షల్లో సీటు రాలేదని, ప్రేమ విఫలమైందని, ఫోన్ తీసేశారని, బైక్ కొనివ్వలేదని ఇటువంటి చిన్న కారణాలకే యువత ప్రాణాలు తీసుకుంటున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఒక్క నిర్ణయంతో కుటుంబాల్ని శోకసంద్రంలోకి నెట్టేస్తున్న ఈ సంఘటనల వెనుక మానసిక ఒత్తిడి ప్రధాన కారణంగా వైద్యులు చెబుతున్నారు. ఇంటి కలహాలు, భవిష్యత్తుపై భయం, చదువుల ఒత్తిడి, ఆర్థిక సమస్యలు ఇవన్నీ కలిసి మానసిక అస్థిరతకు దారి తీస్తున్నాయి. ఉపశమనానికి చాలామంది మత్తు పదార్థాల వైపు వెళ్లి బానిసలుగా మారుతున్నారు. తర్వాతి దశలో తీవ్రమైన మానసిక సమస్యలతో ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఒక వ్యక్తి ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు కనిపిస్తే, నిద్రలేమి, అలసట, నిరుత్సాహం, బతకాలని లేదనే భావాలు తరచూ మాట్లాడితే కుటుంబ సభ్యులు అప్రమత్తం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి సమయంలో వారిని మందలించడం కాదు, మాట్లాడి వినడం ముఖ్యమని డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. జాతీయ మానసిక ఆరోగ్య సర్వే ప్రకారం ప్రతి ఏడుగురిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి 25 నుండి 40 ఏళ్ల మధ్య వయసువారే అధికం. 18 నుంచి 29 ఏళ్ల మధ్యవారిలో ఆందోళన కేసులు 7.5 శాతం ఉండగా, 30 ఏళ్లు దాటిన తరువాత ఇవి 10.6 శాతం వరకు పెరుగుతున్నాయి

చదువుకునే యువత ఎక్కువగా ఒంటరిగా ఉండడాన్ని కోరుకుంటున్నారు. ఇది ప్రమాద సంకేతమని కామినేని ఆసుపత్రి సీవోవో డాక్టర్ గాయత్రి కామినేని హెచ్చరిస్తున్నారు. పిల్లలు మౌనం మెరుపిస్తే వారితో కూర్చొని మాట్లాడాలని, మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం సిగ్గు పడాల్సిన విషయం కాదని చెబుతున్నారు. జీవితంలో సమస్యలు సహజమని, కాని వాటిని చెప్పేందుకు ఎవరో ఒకరు ఉండటం ఎంతో ముఖ్యమని నిపుణుల సూచన. మాట్లాడటం ప్రాణాలను నిలబెట్టగలదని, వినడం ఒక వ్యక్తికి కొత్త ఆశను ఇవ్వగలదని వైద్యులు గుర్తు చేస్తున్నారు.

# తమిళనాడు ఆలయంలో తీవ్ర దారుణం

**- ప్రధాన పూజారి చేత బాలికపై లైంగిక వేధింపులు, అరెస్ట్‌తో కలకలం**



**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:** తమిళనాడులో మరో సంచలన సంఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబంతో కలిసి ఆలయ దర్శనానికి వెళ్లిన ఓ బాలికపై అక్కడే ఉన్న ప్రధాన పూజారి లైంగిక వేధింపులకు పాల్పడిన దారుణ ఘటన సమాజాన్ని కుదిపేస్తోంది. కుంభకోణం జిల్లాలోని తిరువాలంచుజి ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సెప్టెంబర్ 8న కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన 13ఏళ్ల బాలిక, దర్శనం అనంతరం కానుకలు వేసేందుకు హుండీ వద్దకు వెళ్లింది. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న 75ఏళ్ల ప్రధాన పూజారి విశ్వనాథ అయ్యర్ ఆమెను వేధించాడని ఆరోపణలు వెలువడ్డాయి. హుండీ వద్ద ఎవరూ లేని పరిస్థితిని గమనించి ఆ వృద్ధుడు బాలికపై అసభ్య ప్రవర్తన చేసినట్లు ఫిర్యాదులో నమోదు అయింది. బాధితురాలు షాక్‌కు గురైనప్పటికీ ఇంటికి చేరుకుని ధైర్యం చేసి కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియజేసింది. వెంటనే ఆమె తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. ఆలయంలో అమర్చిన సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను సేకరించి విశ్లేషించారు. దర్యాప్తులో పూజారి కదలికలు, బాలిక హుండీ వద్ద ఉన్న సమయం, అతని ప్రవర్తన అన్నీ స్పష్టంగా నమోదు కావడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. పోలీసుల ప్రకారం, చాలా సంవత్సరాలుగా అదే ఆలయంలో పూజారి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విశ్వనాథ అయ్యర్‌పై ఇప్పటికే స్థానికంగా పలువురు అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నప్పటికీ, అధికారిక ఫిర్యాదులు రాలేదని వెల్లడిరచారు. బాధితురాలి ఫిర్యాదు, సీసీటీవీ ఆధారాలతో ఈసారి కేసు నమోదు చేయబడి అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పూజారిపై పోక్సో చట్టం కింద పలు సెక్షన్లు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. ఆలయాల వంటి పవిత్ర స్థలాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతుండటం సమాజంపై తీవ్రమైన మానసిక ప్రభావాన్ని చూపిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్మస్థానాల్లో సేవ చేయాల్సిన వ్యక్తులు ఇలా దారుణాలకు పాల్పడటం దేవాలయ పరిపాలన వ్యవస్థలపై కూడా సందేహాలు రేకెత్తిస్తోంది. ఇటువంటి సంఘటనల్లో కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాక్‌కు భారీ షాక్ ఇచ్చిన యూఎస్..

**ఆ మిస్సైల్స్ సరఫరాకు నో...!**





**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:** దాయాది దేశం పాకిస్తాన్‌కు భారీ షాక్ తగిలింది. అత్యాధునిక మిస్సైల్స్‌ను సరఫరా చేసేందుకు అమెరికా నిరాకరించింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్తాన్‌కు కొన్ని ఆయుధాలు, సామగ్రి సరఫరా చేస్తామని.. అయితే, కొత్త ఆయుధాలను మాత్రం సరఫరా చేయబోమని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. పాక్‌కు ఆధునిక అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ ఎయిర్-టు-ఎయిర్ క్షిపణులను అందిస్తుందని పలు నివేదికలు తెలిపాయి. తాజాగా ఈ వార్తలను యూఎస్ ఖండిరచింది. ఈ మేరకు అమెరికా రాయబార కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 30న యుద్ధ విభాగం పాక్‌తో సహా అనేక దేశాలకు ఆయుధాలు, సామగ్రి అమ్ముతున్నట్లుగా ప్రకటించింది. పలు మీడియా నివేదికలు మాత్రం అమ్రామ్ (%%ూా%వీ%=ూాూా%వీ%) మిస్సైల్స్‌ను పాకిస్తాన్‌కు సరఫరా చేస్తారని పేర్కొన్నాయి. అయితే, పాక్ సైనిక ప్రస్తుత సామర్థ్యాలను పెంచే ప్రణాళిక ఏం లేదని తాజాగా యూఎస్ తేల్చి చెప్పింది. పాక్‌కు అమ్రామ్ మిస్సైల్స్‌ను అమ్మకాన్ని యూఎస్ యుద్ధ విభాగం ఆమోదించిందని అనేక పాకిస్తాన్ మీడియా ఛానెల్స్‌ను సైతం పేర్కొనడం గమనార్హం. టక్సన్, అరిజోనాలో ఉన్న రేథియాన్ కంపెనీ పాకిస్తాన్‌కు అధునాతన క్షిపణులను సరఫరా చేస్తుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ నివేదికలను పాకిస్తాన్ వైమానిక దళం సైనిక సామర్థ్యాలను పెంచే చర్యగా భావించగా.. తాజాగా అమెరికా అలాంటి ప్రణాళికలు లేవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ -16 ఫైటర్ జెట్‌ల కోసం 2007లో అమెరికా నుంచి 700 అమ్రామ్ మిస్సైల్‌ను తీసుకుంది. ఆ సమయంలో ఇది ఎయిర్-టు-ఎయిర్ అమ్రామ్ మిస్సైల్స్ కోసం అతిపెద్ద అంతర్జాతీయ ఆర్డర్. పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ సెప్టెంబర్‌లో వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసినప్పుడు కొత్త ఒప్పందంపై ప్రచారం జరిగింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ ప్రకారం.. ఈ ఈ మిస్సైల్ ప్రత్యేక లక్షణం దాని టార్గెట్-లాక్ సామర్థ్యం దీని సొంతం. ఇది సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించి, కంటి రెప్పపాటులో తన లక్ష్యాన్ని ధ్వంసం చేస్తుంది. దీనిని సెప్టెంబర్ 1991లో యూఎస్ సైన్యంలో చేర్చారు. హ్యూస్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీ, రేథియాన్ సంయుక్తంగా తయారు చేస్తున్నాయి. ఈ క్షిపణి 143.9 అంగుళాలు పొడవు, 150.75 కిలోల బరువు ఉంటుంది.

# నల్గొండలో గిరిజన రైతుపై అమానుషం

**- థర్డ్ డిగ్రీతో మానవ హక్కులు ఉల్లంఘన - థర్డ్ డిగ్రీతో మనుష్యత్వానికి మచ్చ**

**- విచారణ పేరుతో పోలీసుల థర్డ్ డిగ్రీ ఆరోపణలు - మానవ హక్కుల కమిషన్ తక్షణ చర్య**





**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:** నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. దామరచర్ల మండలం వాడేపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతు సాయి సిద్దుపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూరియా ఎరువుల కోసం రైతులు ధర్నా చేశారు. వ్యవసాయం కోసం కావాల్సిన ఎరువులు సమయానికి అందలేదని ప్రశ్నించిన సాయి సిద్దును స్టేషన్‌కు తీసుకెళ్లి కొట్టినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలోని రైతులు చెబుతున్న వివరాల ప్రకారరుస్టేషన్‌కి పిలిపించిన తరువాత పోలీసు సిబ్బంది అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, చేతులు కట్టివేసి దారుణంగా దేహదండనకు గురిచేశారని సమాచారం. అంతేకాదు, విచారణ పేరుతో అతని భార్యను కూడా కులపేరు చెప్పి దూషించారనే ఆరోపణలు వెలువడ్డాయి. కుటుంబం భయాందోళనలో ఉండగా, ఈ ఘటన సామాజిక వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. సామాజికవేత్త రేవంత్ ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. ఫిర్యాదు స్వీకరించిన కమిషన్ వెంటనే స్పందించి, తొలి దశ విచారణ అనంతరం ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, ఒక కానిస్టేబుల్‌పై తక్షణ సస్పెన్షన్ విధించాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసింది. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, పోలీస్ స్టేషన్ వ్యవహారశైలిపై ప్రత్యేక దర్యాప్తు కమిటీ నియమించాలని కూడా సూచించింది. గ్రామస్తులు ఈ ఘటనను “పోలీసుల అధికారం దుర్వినియోగానికి నిదర్శనం”గా అభివర్ణిస్తున్నారు. రైతు సంఘాలు, గిరిజన సంఘాలు పెద్ద సంఖ్యలో సంఘీభావం ప్రకటించేందుకు సిద్ధమవుతున్నాయి. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని వారంటున్నారు. బాధితుడు సాయి సిద్దు ఇంకా తీవ్ర భయంతో ఉన్నాడు. “నేను రైతుని నేరస్థుడిని కాదు నా పంట కోసం ఎరువు అడిగాను, అందుకే ఇలా చేశారు,” అని అతని వేదన చెప్పకనే చెబుతోంది.

ప్రస్తుతం జిల్లా పోలీసు వ్యవస్థపై విమర్శల వర్షం కురుస్తోంది. మానవ హక్కుల ఉల్లంఘనగా ఈ ఘటన నమోదు అయిన నేపథ్యంలో, పోలీసు వ్యవస్థలో సంస్కరణల అవసరంపై మళ్లీ చర్చ మొదలైంది. అధికార యంత్రాంగం స్పందనపై రాష్ట్రవ్యాప్తంగా చూపులు నిలిచాయి.

**మానవ హక్కుల కమిషన్ తక్షణ చర్య**

సామాజికవేత్త రేవంత్ ఫిర్యాదు అనంతరం జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టి సారించింది. విచారణ అనంతరం ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్‌పై విధుల నుండి తొలగింపు ఆదేశాలు జారీ చేసింది. బాధిత కుటుంబాన్ని రక్షించాలని, స్టేషన్‌పై ప్రత్యేక దర్యాప్తు కమిటీ నియమించాలని కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. “ఎరువు అడిగితే చితకబాదుతారా? రైతు తప్పు ఏమిటి?” అంటూ రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. “మానవ హక్కుల కంటే పోలీసుల అధికారం పెద్దదా?” అనే ప్రశ్న సామాజిక వర్గాల్లో వినిపిస్తోంది.

# అయోధ్యలో భారీ పేలుడు..

**ఇల్లు కూలి ఐదుగురు మృతి, పలువురికి గాయాలు**



**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:** లక్నో: శక్తివంతమైన పేలుడు ధాటికి ఇల్లు కూలింది. ఈ సంఘటనలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద కొంతమంది వ్యక్తులు చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఈ సంఘటన జరిగింది. ఆ జిల్లా పరిధిలోని గ్రామంలో గురువారం రాత్రి ఒక ఇంట్లో భారీ పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతకు ఆ ఇల్లు కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు. కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తున్నారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఆ ఇంటి వంట గదిలో గ్యాస్ సిలిండర్ లేదా కుక్కర్ లేదా బాణసంచా పేలి ఉంటుందని పోలీసులు, అధికారులు అనుమానిస్తున్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరిస్తున్నారు. అయితే కాన్పూర్‌లో స్కూటర్ పేలి ఎనిమిది మంది గాయపడిన ఒక రోజు తర్వాత అయోధ్యలో ఈ పేలుడు జరుగడం కలకలం రేపింది.

# ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం

**- వియన్నా నుంచి దుబాయ్‌కు మార్గమార్పు,**
**ప్రయాణికుల్లో ఆందోళన**
**దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షిత ల్యాండింగ్**
**సాంకేతిక బృందం అత్యవసర తనిఖీలు**
**సంస్థ అధికారిక ప్రకటన.. ప్రయాణికుల భద్రతే**
**మా ప్రాధాన్యం, ఆలస్యానికి క్షమాపణలు**
**వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా పై విమర్శలు**
**- ఆధునీకరణ చర్యలు వేగవంతం చేయాలనే అభిప్రాయాలు**




**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:** ఎయిర్ ఇండియాలో సాంకేతిక సమస్యలు వరుసగా ఎదురవుతున్న సందర్భంలో మరోసారి ఒక విమానం అత్యవసర మార్గమార్పుకు గురైంది. ఆస్ట్రియాలోని వియన్నా నుంచి న్యూఢల్లీకి బయల్దేరిన-154 విమానంలో ప్రయాణం మధ్యలోనే సాంకేతిక లోపం తలెత్తింది. విమానం గగనతలంలో ఉన్నప్పుడే పైల సిబ్బంది ఆ సమస్యను గుర్తించి, జాగ్రత్త చర్యగా విమానాన్ని నేరుగా దుబాయ్ వైపు మళ్లించారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని సంస్థ ప్రకటించింది. దుబాయ్‌లో సాంకేతిక బృందం అత్యవసర తనిఖీలు నిర్వహించింది. అవసరమైన సేఫ్టీ చెక్స్ పూర్తి చేసిన తరువాత, విమానం మరుసటి రోజు ఉదయం 8:45 గంటలకు మళ్లీ న్యూఢల్లీ వైపు బయల్దేరింది. ఈ అనుకోని మార్గమార్పు కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలిగినప్పటికీ, వారి భద్రతను దృష్టిలో ఉంచుకునే నిర్ణయం తీసుకున్నామని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో వివరించింది. సంస్థ ప్రయాణికులకు అధికారిక క్షమాపణలు తెలియజేసింది. ఇటీవల ఎయిర్ ఇండియా పలు మార్గాల్లో సాంకేతిక సమస్యలు, షెడ్యూల్ ఆలస్యం, అత్యవసర ల్యాండిరగులు వంటి పరిణామాలను ఎదుర్కొంటోంది. టాటా గ్రూప్ సంస్థను స్వాధీనం చేసుకున్న తరువాత ఆధునీకరణ చర్యలు చేపడు తున్నప్పటికీ, విమానాల సంరక్షణ, టెక్నికల్ మానిటరింగ్ విషయ ంలో ఇంకా పటిష్ట చర్యలు అవసరమని విమానయాన పరిశ్రమ వర్గాలు సూచి స్తున్నాయి. ప్రయాణికుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే, ఎయిర్ ఇండి యా నిరంతర సాంకేతిక పర్యవేక్షణ మరియు వేగవంతమైన స్పందన తా త్కాలికమే కాక శాశ్వతంగా ఉండాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇక డిస్కమ్‌ల పోటీ

**హైదరాబాద్, అక్టోబరు 10:** ఒకే ప్రాంతంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ డిస్కమ్‌లు రావొచ్చు. వినియోగదారుడు తనకు నచ్చిన డిస్కమ్ నుంచి కరెంట్ కొనుగోలు చేయవచ్చు. డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలంటే విధిగా నెట్‌వర్క్ (స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు) కలిగి ఉండాలనే నిబంధన సడలింపు. ఇప్పటికే ఒక ప్రాంతంలో ఉన్న డిస్కమ్‌ల లైన్లు, నెట్‌వర్క్‌ను వాడుకొని వేరే డిస్కమ్‌లు వ్యాపారం చేసుకునే వెసులుబాటు. విద్యుత్ నియంత్రణ మండళ్లు(ఈఆర్‌సీ) సుమోటోగా చార్జీలు ఖరారు చేసే అధికారం. క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీ రద్దు. ఇవీ.. విద్యుత్ పంపిణీ రంగంలో కీలక సంస్కరణలను ప్రతిపాదిస్తూ కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ తెచ్చిన ముసాయిదా బిల్లు (విద్యుత్(సవరణ) బిల్లు-2025)లోని ముఖ్యాంశాలు. దీన్ని రాష్ట్రాలకు పంపిన కేంద్రం, నెల రోజుల్లోగా అభిప్రాయం తెలియజేయాలని కోరింది.

# 2025 నోబెల్ శాంతి పురస్కారంపై రేగిన వివాదం

- ట్రంప్ కు దక్కని నోబెల్ శాంతి బహుమతి...
- తీవ్రంగా స్పందించిన వైట్ హౌస్
- వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు అవార్డు
- శాంతి కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆమె చేసిన కృషికి ఈ గుర్తింపు



**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:**
2025 సంవత్సరానికి గాను ప్రకటించిన ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం తీవ్ర వివాదానికి దారితీసింది. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు ఈ బహుమతిని ప్రకటించడంపై అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఎంపిక ప్రపంచ శాంతి పట్ల నిబద్ధతను కాకుండా, రాజకీయ పక్షపాతాన్ని ప్రతిబింబిస్తోందని ఘాటుగా విమర్శించింది. ఈ విషయంపై వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు రాయిటర్స్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "శాంతి కంటే రాజకీయాలకే నోబెల్ కమిటీ పెద్దపీట వేస్తుందని మరోసారి రుజువైంది" అని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనతో నోబెల్ పురస్కారం ఎంపిక ప్రక్రియపై మరోసారి అంతర్జాతీయంగా చర్చ మొదల్కెంది.ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు నిరంకుశత్వంలోకి జారుకుంటున్న ప్రస్తుత తరుణంలో, వెనిజులాలో ప్రజాస్వామ్య హక్కుల కోసం మరియా మచాడో చేస్తున్న అలుపెరుగని పోరాటానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు నోబెల్ కమిటీ తెలిపింది. "నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్యానికి శాంతియుత, న్యాయబద్ధమైన మార్పు కోసం ఆమె చేస్తున్న కృషికి ఈ పురస్కారం అందిస్తున్నాం" అని ఓస్లో కేంద్రంగా పనిచేసే నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పురస్కారం కింద మరియా మచాడోకు 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల (సుమారు 1.2 మిలియన్ డాలర్లు) నగదు బహుమతిగా లభించనుంది. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణకు దక్కిన గౌరవంగా కొందరు ప్రశంసిస్తుండగా, మరోవైపు అమెరికా వంటి అగ్రరాజ్యం నుంచి విమర్శలు రావడం గమనార్హం.

# దగ్గు మందు మరణాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది

**- ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై ప్రశ్నలు**



**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:**
మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో దగ్గు సిరప్ కారణంగా చిన్నారులు మృతి చెందారని ఆరోపిస్తూ సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖల్కెన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారించేందుకు నిరాకరించింది. ప్రముఖ న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసును ప్రారంభంగా పరిశీలించిన ధర్మాసనం నోటీసులు జారీ చేయాలని భావించినప్పటికీ, అనంతర విచారణలో ఈ మేరకు ముందుకు వెళ్లకూడదని నిర్ణయించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యూస్ పేపర్లలో వచ్చిన ఆధారాలతోనే కోర్టు ఆశ్రయించడం సరికాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యాఖ్యానించారు. ఆయన ఏ ప్రత్యేక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం లేదని తెలిపినా, తమిళనాడు, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఈ అంశంపై కఠిన చర్యలు తీసుకున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. డ్రగ్స్ చట్టాలను అమలు చేయడానికి రాష్ట్రాల్లో ప్రత్యేక వ్యవస్థలు ఉన్నాయని, వాటిని పక్కన పెట్టి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. పిటిషన్ దాఖలు చేసిన విశాల్ తివారీ ఇప్పటి వరకు ఎన్ని ప్రజాప్రయోజన వ్యాజ్యాలు చేసినట్లు ధర్మాసనం ప్రశ్నించగా, 8 నుంచి 10 మేర దాఖలు చేసినట్లు ఆయన సమాధానం ఇచ్చారు. దీనిపై ఆలోచనీయ వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం ఈసారి దర్యాప్తు ఆదేశాలు ఇవ్వకుండా పిటిషన్‌ను తోసిపుచ్చింది. నాసిరకం మందులు మార్కెట్‌లోకి రాకుండా ముందు నుంచే నాణ్యతా తనిఖీ వ్యవస్థలను బలపరచాలని, టాక్సికాలజీ పరీక్షలు తప్పనిసరి చేయాలని తన వ్యాజ్యంలో పిటిషనర్ విజ్ఞప్తి చేసినా, కోర్టు రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు సరిపోతాయని భావించింది.

# గిరిజన బాలికలను కిడ్నాప్ చేసి సామూహిక అత్యాచారం

- నవరాత్రి జాతర నుంచి తిరిగి వస్తుండగా స్కార్పియో వాహనంలో కిడ్నాప్
- అడవిలోకి తీసుకెళ్లి నలుగురు దుండగుల సామూహిక అత్యాచారం
- బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు
- నిందితుల్లో ఒకరిని అరెస్ట్ చేసిన అధికారులు, ముగ్గురు పరారీ



**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:**
జార?ండ్ అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గర్వా జిల్లాలో ఇద్దరు గిరిజన బాలికలను కిడ్నాప్ చేసిన దుండగులు అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రంకా పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగరి గ్రామానికి చెందిన ముగ్గురు బాలికలు తమ స్నేహితులతో కలిసి నవరాత్రి జాతరకు వెళ్లారు. జాతర ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో ఓ స్కార్పియో వాహనం వారి వద్ద ఆగింది. అందులో నుంచి దిగిన నలుగురు వ్యక్తులు బలవంతంగా ఆ ముగ్గురు బాలికలను వాహనంలోకి ఎక్కించుకున్నారు. బాలికలతో ఉన్న యువకులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, నిందితులు వారిని తీవ్రంగా కొట్టి అక్కడి నుంచి తరిమేశారు. అనంతరం వాహనంలో బాలికలను అటవీ ప్రాంతం వైపు తీసుకెళ్లారు. బాధితుల్లో ఒక బాలిక ప్రాధేయపడటంతో నిందితులు ఆమెను దారి మధ్యలోనే వదిలేశారు. మిగిలిన ఇద్దరు బాలికలను అడవిలోని ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, నలుగురు దుండగులు ఒకరి తర్వాత మరొకరు అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటి రోజు ఉదయం బాధితులు ఎలాగోలా ఇంటికి చేరుకుని, తమ కుటుంబ సభ్యులకు జరిగిన ఘోరాన్ని వివరించారు.కుటుంబ సభ్యులు వెంటనే రంకా పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుల వాంగ్మూలం ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల్కెన మండీశ్ యాదవ్, శంకర్ యాదవ్, ఓం ప్రకాశ్ యాదవ్‌తో పాటు మరో గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వేగంగా స్పందించిన పోలీసులు, నిందితుల్లో ఒకరిని అరెస్ట్ చేసి జ్కెలుకు పంపించారు. పరారీలో ఉన్న మిగతా ముగ్గురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని, వారిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు వెల్లడిరచారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల సవరణకు సిద్ధం

**- తొలి దశలో ఏ రాష్ట్రాలంటే?**




**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:**
దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను సవరించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ దశలవారీగా ప్రారంభించడానికి సన్నాహకాలు చేస్తోంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఈ ప్రక్రియకు మొదట ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తోంది. అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అక్కడ ముందుగా సర్ చర్యలు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు ఈసీ అధికారులు తెలిపారు. ఇప్పటికే బిహార్‌లో సవరణ పూర్తయ్యి, 7.47 కోట్ల ఓటర్ల పేర్లతో తుది జాబితా సెప్టెంబర్ 30న విడుదల అయింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రస్తుతం ప్రత్యేక డ్రైవ్ చేపట్టబోమని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల యంత్రాంగం ఇప్పటికే ప్రాంతీయ ఎన్నికల నిర్వహణలో నిమగ్నమై ఉండడంతో, సర్‌పై పూర్తి స్థాయి దృష్టి పెట్టడానికి కొంత సమయం అవసరమని చెప్పింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన సమీక్ష సమావేశంలో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు రాబోయే 15 రోజుల్లోనే సవరణ ప్రక్రియను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.సవరణ ప్రక్రియ పూర్తయ్యాక, ప్రతి రాష్ట్రం తమ తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రకటించాలి. ఢల్లీ వెబ్‌సైట్‌లో 2008 నుంచి ఓటర్ల జాబితాలు లభిస్తున్నాయని, అప్పటి నుంచే అక్కడ సమగ్ర సర్వే జరగలేదని గుర్తుచేశారు. ఉత్తరాఖండ్‌లో చివరిసారిగా 2006లో, మరికొన్ని రాష్ట్రాల్లో 2002%-%2004 మధ్య జరిగిన సవరించబడిన జాబితాలే ఇప్పటికీ ఆధారంగా ఉన్నాయని ఈసీ తెలిపింది. అక్రమ వలసదారుల పేర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో పారదర్శకతను కాపాడటం, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత శుద్ధి చేయడం ఈ ప్రత్యేక రివిజన్ ప్రధాన లక్ష్యమని కమిషన్ పేర్కొంటోంది.

## బీహార్ రాజకీయాల్లో ముగింపు ఘట్టం?

**- నితీశ్‌కుమార్‌కు కీలకంగా మారిన ఈ ఎన్నికలు**



**తొవ్వ,డెస్క్ ,అక్టోబర్ 10:**
బీహార్ రాజకీయాలకు రెండు దశాబ్దాలుగా ప్రధానాధారంగా నిలిచిన నితీశ్‌కుమార్‌కు ఈసారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు జీవితం-మరణం సవాలుగా మారాయి. తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన పాలన బీహార్‌లో ఒక రాజకీయ శకం లా నిలిచింది. అయితే వరుస కూటముల మార్పులు, బీజేపీ – మహాఘట్‌బంధన్ మధ్య పదేపదే వైఖరి మార్చుకోవడం వల్ల ఆయనపై ప్రజలలో విశ్వసనీయత దెబ్బతింది. 'యూ-టర్న్' అనే ముద్ర అతనికి అంటుకుపోయింది. ఇక రాష్ట్రంలో నిరుద్యోగం, ఆరోగ్య, విద్యా రంగాల్లో నిలకడలేని పరిపాలనపై విమర్శలు పెరుగుతుండటంతో ప్రజా వ్యతిరేకత కూడా చురుకుగా వ్యక్తమవుతోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి కూడా గత కొన్నాళ్లుగా చర్చనీయాంశమవుతోంది. 74 సంవత్సరాల వయస్సులో మరోసారి బరిలోకి దిగుతున్న నితీశ్‌కు ఇది అధికార పోరాటం మాత్రమే కాదు, రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టే చివరి అవకాశమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇన్నేళ్లుగా "ఎవరి కూటమి అయినా సీఎం నితీశ్" అనే సమీకరణ ఈసారీ మారుతుందా? ప్రజలు మార్పు వైపు మొగ్గుచూపుతున్నారా? లేక మరోసారి తన రాజకీయ ప్రయాణానికి నితీశ్ ముద్ర వేస్తారా? అన్న ప్రశ్నలకు సమాధానం వచ్చే ఎన్నికల ఫలితంతోనే తేలనుంది.

## భారత్ -ఆఫ్ఘనిస్తాన్ సంబంధాల్లో కొత్త అధ్యాయం

**- కాబుల్‌లో రాయబార కార్యాలయం పునఃప్రారంభం, ఉగ్రవాదంపై కఠిన హెచ్చరిక**



భారత విదేశాంగ మంత్రి ఎస్. జ్కెశంకర్ ఢల్లీలో ఆఫ్ఘనిస్తాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రిగా వ్యవహరిస్తున్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో కీలక సమావేశం నిర్వహించారు. తాలిబన్ పరిపాలన ఏర్పడినప్పటి నుంచి రెండు దేశాల మధ్య చర్చలు పరిమిత స్థాయిలో కొనసాగుతున్నప్పటికీ, ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. జ్కెశంకర్ స్పష్టం చేసిన ప్రకారం, కొంతకాలంగా మూసివేసి ఉన్న కాబుల్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని మళ్లీ ప్రారంభించేందుకు న్యూఢల్లీ నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం దౌత్య సంబంధాల పునరుద్ధరణ మాత్రమే కాకుండా, ప్రాంతీయ స్థిరత్వం మరియు భవిష్యత్ సహకారానికి ఒక సంకేతంగా చూస్తున్నారు. ఇరువురు నేతలు ఉగ్రవాద ముప్పుపై కలిసి పోరాడాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌ను పేరుపేరున చెప్పకపోయినప్పటికీ, "స్వంతర ఉగ్రవాదానికి సహకారం అందిస్తున్న కొన్ని దేశాలు త్వరలోనే తగిన బుద్ధి తెచ్చుకుంటాయి" అని జ్కెశంకర్ కఠినమైన వ్యాఖ్యలు చేశారు. భారత్ భద్రతపై ఆఫ్ఘనిస్తాన్ చూపుతున్న స్పందనను ఆయన అభినందించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతి, అభివృద్ధి, ఆర్థిక పురోగతికి భారత్ ఎప్పటికప్పుడు మద్దతుగా ఉంటుందని, ఆ దేశ స్వావలంబన, భౌగోళిక సమగ్రత, ప్రజల హక్కుల పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉందని జ్కెశంకర్ హామీ ఇచ్చారు. రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం పెరిగితే, అది కేవలం జాతీయ ప్రయోజనాలకే కాకుండా మొత్తం ప్రాంతీయ భద్రతా వ్యవస్థకు బలాన్నిస్తుందని వెల్లడిరచారు. దీంతో ఆఫ్ఘనిస్తాన్‌తో భారత సంబంధాలు కొత్త దశలోకి అడుగు పెట్టనున్నాయనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందించాలి

**అత్యుత్తమ సదుపాయాలు కల్పించాలి: మంత్రి అడ్లూరి**



**హైదరాబాద్, అక్టోబరు 10:** ప్రభుత్వ హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత, సరఫరాపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. శుక్రవారం సచివాలయంలో సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్షేమశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి సబ్యసాచి ఘోష్, వివి?ధ శాఖల కార్యదర్శులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. హాస్టళ్లకు నాణ్యత కలిగిన ఆహార పదార్థాలు, ఇతర సరుకులు సరఫరా చేసేలా చూడాలని, అవన్నీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్ల ఆధునికీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

# చిత్తూరు అపోలో యూనివర్సిటీలో హిడెన్ కెమెరా కలకలం

## స్టూడెంట్ అప్రమత్తతతో బయటపడిన నీచ చర్య



**తొవ్వ అమరావతి .అక్టోబర్ 10**
చిత్తూరు జిల్లాలోని అపోలో యూనివర్సిటీ గర్ల్స్ బ్లాక్‌లో తీవ్ర కలకలం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. యూనివర్సిటీలోని మహిళా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్‌లో ఓ విద్యార్థిని స్నానం చేస్తుండగా ఆకస్మికంగా మెరుపులాంటి ల్కెట్ గమనించింది. ఏం విషయం అని దగ్గరకు వెళ్లి పరిశీలించగా అది హిడెన్ కెమెరా అని బయటపడిరది. ఒక్కసారిగా విషయం హాస్టల్‌లోని విద్యార్థుల మధ్య వేగంగా వ్యాప్తి చెందడంతో యూనివర్సిటీ మొత్తం అలెర్ట్ అయ్యింది. సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కంద రూబెన్ అనే వ్యక్తి ఈ నీచ పనికి పాల్పడినట్లు గుర్తించారు. అపోలో యాజమాన్యం నిర్మాణ పనులు హరినారాయణ కన్స్ట్రక్షన్స్‌కు అప్పగించగా, ఆ పనుల పర్యవేక్షణ బాధ్యతలు రూబెన్ చూసేవాడు. తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ స్టూడెంట్స్ ఉపయోగించే టాయిలెట్స్‌లో హిడెన్ కెమెరాలు అమర్చినట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడిరచారు.విషయం తల్లిదండ్రుల దృష్టికి చేరడంతో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ సంఘటనపై చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి వద్ద నుంచి ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. ఫోన్‌లో ఉన్న డేటా డిలీట్ అయినట్టు గుర్తించిన పోలీసులు, టెక్నికల్ రికవరీ ద్వారా అసలు సాక్ష్యాలను బయటకు తేల్చే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు యూనివర్సిటీ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీని కూడా పోలీసులు ఖంగారు లేకుండా పరిశీలిస్తున్నారు. డీఎస్పీ సాయినాథ్ స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని యూనివర్సిటీ యాజమాన్యాన్ని పోలీసులు సూచించారు. నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. మీడియా ఎదుట అతడిని అరెస్ట్‌గా ప్రదర్శించే అవకాశం ఉంది.

# రోజంతా బైక్‌పైనే తిరుగుతున్నారని గ్రామం అనుకున్నది

## చివరికి స్టేషన్‌లో బయటపడిన దొంగల ప్లాన్



**తొవ్వ అమరావతి .అక్టోబర్ 10**
గుంటూరు జిల్లా కొల్లిపర మండలం తూములూరి గ్రామానికి చెందిన కఠారి వెంకటేశ్వర్లు, తేజ నాగమణి అనే భార్యాభర్తలు రోజంతా బైక్‌పై తిరుగుతుండటం గ్రామస్తులకు ఎప్పుడో అలవాట్కెపోయింది. “ఇంట్లో పని లేక తిరుగుతున్నారేమో”, “ఏ ఫంక్షన్‌కు ఆహ్వానం వెళ్లి ఉంటారు” అంటూ గ్రామం ఊహించినది ఒక్కట్కెతే వీరిద్దరి నిజస్వరూపం పోలీస్ స్టేషన్‌లో అయితే వేరే లెవెల్ కథగా బయటపడిరది. పగటి పూట బైక్‌పై గ్రామాలన్నీ చుట్టేస్తూ ఏ ఇల్లు ఖాళీగా ఉందో, ఎవరు పట్టణానికి వెళ్లారో, ఎక్కడ తాళాలు వేశారు అన్న వాటిని గమనిస్తుండేవారు. ఆరా తీయడం పూర్తి అయిన తర్వాత రాత్రి వేళల్లో ఆ ఇళ్లే వీరి టార్గెట్. గ్రామాల మధ్య తిరిగే ఈ రెక్కీ మిషన్‌ను ఎవరూ అనుమానం పడలేదు. “భార్యాభర్తలే కదా దొంగతనం చేస్తారంటారా?” అన్న మానసిక భ్రాంతే వీరి ప్రధాన కవర్.అయితే తూములూరి గ్రామానికి చెందిన మధుసూధనరావు ఇంట్లో చోరి జరిగిన కేసుతో మొత్తం వ్యవహారం తారుమారు అయ్యింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీసీ కెమెరా ఫుటేజ్‌ను వెనక్కి తిప్పితే – బైక్‌పై ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్లు, నాగమణి స్పష్టంగా కనిపించారు. స్టేషన్‌కు రప్పించి విచారణ చేయగానే%చి% భార్యాభర్తలు ఏకంగా 13 చోట్ల దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. పోలీసులు వీరి వద్ద నుంచి 173 గ్రాముల బంగారం, 226 గ్రాముల వెండి, 2,15,000 నగదు, ఒక టీవీ ఇలా మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలను దాటకుండా ఒక్క మండలానికే పరిమితం కావడం, భార్యను ముందుకు పెట్టి అనుమానం రాకుండా ప్లాన్ చేయడం – వీరి మోసపూరిత టెక్నీకు పోలీసులను కూడా ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. సుదీర్ఘకాలంగా రెక్కీ చేస్తూ చోరీలతో గ్రామాలను కుదిపేసిన ఈ దంపతులను పట్టుకున్నందుకు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు బృందాన్ని అభినందించారు.

### గ్రామస్తులు ఏం అంటున్నారు?

షాక్‌లో ప్రజలు, అనుమానం రాకుండా చేసిన నాటకం గుర్తుకొస్తోంది. తూములూరి గ్రామంలో ఈ ఘటన బయటకు రాగానే గ్రామస్తులందరూ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. “ఇంతకాలం మన కళ్ల ముందే తిరిగారు దొంగలు అని ఊహించలేదు” అంటూ ఆగ్రహం, ఆశ్చర్యం కలిసి కనిపించాయి. “మనమే చూసి మాట్లాడుకున్నాం ‘రోజంతా బైక్‌పై తిరుగుతున్నారు’ అని. కానీ దొంగతనానికి రెక్కీ చేస్తున్నారనే విషయం మెదళ్లలోకి రాలేదు” అని ఒక రైతు వాపోయాడు. “భార్యను ముందుకు పెట్టుకోవడంతో ఎవరూ అనుమానించలేదు. ఇద్దరూ దంపతులే కాబట్టి మరీ పెద్దగా పట్టించుకోలేదు” అని ఒక మహిళా సంఘం సభ్యురాలు చెప్పింది. ఇంట్లో తాళం వేయడానికి కూడా భయపడుతున్నాం. అదే వాళ్లు చూసేది అని ఇప్పుడు అర్థమైంది” అంటూ ఒక యువకుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కొందరు అయితే “మన గ్రామం పేరు చెడ్డిపోయింది, పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లే పని వచ్చిందంటే ఎంత దారుణంగా ఆలోచించారో చూడండి” అని మండిపడ్డారు.గ్రామస్థుల్లో ఇప్పుడు ఒక్క మాటే వినిపిస్తోంది దొంగ అంటే వెలుపల నుంచి వచ్చేవాళ్లని అనుకున్నాం కానీ తన గ్రామం నుంచే ఇలాంటి కిమ్మత్తు చేస్తారని ఊహించలేదు!

# తెలంగాణ రాజకీయాల్లో ఉద్రిక్తత

**- రాజకీయాలు వేడెక్కుతున్నాయి - ప్రభుత్వంపై ప్రతిపక్ష దాడులు తీవ్రం**

**- ప్రజాభిప్రాయాన్ని ఆకర్షించేందుకు పార్టీల మధ్య ఘర్షణాత్మక పోటీ**



**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**
తెలంగాణలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. అధికార పక్షం తన పరిపాలనా పట్టును బలంగా నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్షం మాత్రం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతూ, అధికార వ్యతిరేక గాలిని ఎగరేయడానికి సిద్ధమౌతోంది. ముఖ్యంగా ఎన్నికల అంచనా వేళ, ప్రతి నిర్ణయం, ప్రతి ప్రకటన ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల దృష్టితోనే విశ్లేషించబడుతోంది. చిన్న చిన్న పరిపాలనా తప్పిదాల్నీ ప్రతిపక్షం పెద్ద రాజకీయ ఆయుధాలుగా మలుస్తోంది. గ్రామస్థాయి నుండి శాసనసభ వరకు ఒక రాజకీయ ఉద్రిక్తత కనిపిస్తుంది. రైతుల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యాయా అనే ప్రశ్న మళ్లీ మళ్లీ మిన్నంటుతోంది. నిరుద్యోగ భృతి ఆలస్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం, ధాన్యం కొనుగోలులో ఏర్పడిన ఆటంకాలు ఇవన్నీ ప్రతిపక్ష వాగ్దాటికి బలం చేకూరుస్తున్న అంశాలుగా మారాయి. అధికార పార్టీ మాత్రం “అభివృద్ధి పథకాల జాబితా ఎంత ఉందో చూడండి” అంటూ తన ప్రచార రంగాన్ని విస్తరించింది. కాని ప్రక్షాళన చేసిన గణాంకాలు, నేలమీద ఉన్న వాస్తవ పరిస్థితులు సమానంగా లేవని విశ్లేషకుల అభిప్రాయం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా రాజకీయ వేదికపై ప్రధాన చర్చగా మారింది. కేంద్రంతో ఆర్థిక సంబంధాలు, నిధుల విడుదల, అప్పుల పరిమితి అనే అంశాలు, ఇప్పుడు రాజకీయాల కంటే పెద్ద అంశాల్లా కనిపిస్తున్నాయి. శాసనసభలో జరుగుతున్న వాదోపవాదాల కన్నా, బయట ప్రజా వేదికలపై మాట్లాడే మాటలే ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. సోషల్ మీడియా ప్రచారం కూడా ఇదే దిశలో యుద్ధం లా సాగుతోంది. ఒకవైపు ప్రభుత్వం తన సంక్షేమ పథకాల జాబితా చూపిస్తూ “తెలంగాణ మోడల్”ను ముందుకు నెడుతుంటే, మరోవైపు ప్రతిపక్షం “వాస్తవ తెలంగాణ ప్రజల జీవన స్థితి”పై దృష్టి పెట్టాలని కోరుతోంది. రానున్న రోజుల్లో ఆక్షేపణలు, ఆందోళనలు, సభలు మరియు మీడియా మౌలికాల్లో కఠిన పోటీ ఏర్పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల ఓటు హక్కు కోసం కంటే భావోద్వేగాల కోసం కూడా ఇప్పుడు రాజకీయ యుద్ధం సిద్ధమవుతోంది. ఎన్నికల వేళ సమయం దగ్గరవుతున్న కొద్దీ రాజకీయ మంటలు మరింత రగులుతున్నాయి. మాటల యుద్ధం, ఆరోపణల మార్పిడి, సభల గర్జనలు ఇవన్నీ ప్రజా దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలే. కానీ ఈ రాజకీయ ఆడపాటకు అసలు న్యాయాధిపతులు పార్టీ నాయకులు కాదు, సభలో కూర్చున్న సభ్యులు కాదు – ప్రతి ఓటు కేంద్రంలో నిలబడ్డ సామాన్య పౌరుడే. ఎన్నికల వేడిలో మాటలు శబ్దాల్కె వినిపించవచ్చు, కాని ఓటు పత్రంలో పడే ఒక్క గుర్తే భవిష్యత్ దిశను నిర్ణయిస్తుంది. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రతిపక్షం ఘాటుగా విమర్శలు చేస్తూ, ప్రజల్లో ఆగ్రహం మేల్కొలిపే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఎన్నికల షెడ్యూల్, ఆర్థిక క్షీణత మరియు పరిపాలనా వ్యవస్థలో ఉన్న గందరగోళం రాజకీయ చర్చకు కేంద్ర బిందువుగా మారాయి. ప్రజల దృష్టి ఇప్పుడు శాసనసభ వెలుపలి మాటల కన్నా, ప్రభుత్వ పనితీరు పైనే ఉండటం గమనార్హం. మరోవైపు, అధికార పార్టీ తన అభివృద్ధి కార్యక్రమాలను పత్రికా గోడల మీద, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రజల నమ్మకం నిలబెట్టుకునే వ్యూహాన్ని అవలంబిస్తోంది. అయితే నేలస్థాయిలో పరిస్థితి వేరు అని విమర్శకులు అంటున్నారు. ధాన్యం కొనుగోలు, నిరుద్యోగ భృతి, బీసీ జనగణన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ – ప్రతి అంశం ఇప్పుడు రాజకీయ వేదికపై రగులుతోంది. ఎన్నికల ముందు ఇది ఒక రాజకీయ తుపాను ప్రారంభమని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

# శ్రీవారి అన్నప్రసాదంపై యువతి రీల్స్..

## పోలీసుల దర్యాప్తు రంగప్రవేశం



**తొవ్వ అమరావతి .అక్టోబర్ 10**
తిరుమల శ్రీవారికి సంబంధించిన విశిష్టతను చూపిస్తూ ఒక యువతి సోషల్ మీడియాలో పంచుకున్న రీల్ అనుకోని మలుపు తీసుకుంది. భక్తి కోణంలో తీసిన ఆ వీడియోను ఇతర సందర్భంలోకి లాగుతూ, టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఒక వ్యక్తి ఫేస్‌బుక్‌లో వక్రీకరించిన పోస్ట్ పెట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ రఫీ అనే వ్యక్తి టీటీడీ చ్కెర్మన్, నిర్వాహకులపై అపవాదులు మోస్తూ వీడియోను రీ–షేర్ చేయడంతో టీటీడీ విజిలెన్స్ విభాగం అప్రమత్తమైంది. తిరుమల 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈవ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వైరల్ అవుతున్న వీడియోలో వైఎస్ఆర్‌సీపీ నేతల పేర్లు తీసుకుంటూ వ్యాఖ్యానాలు చేయడం గమనించిన పోలీసులు, ఇది ఉద్దేశపూర్వకంగా టీటీడీ ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నమని ప్రాథమిక అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను కించపరిచేలా సోషల్ మీడియా వేదికగా వదిలే ప్రతి అపవాదపై కఠినంగా స్పందించాలని టీటీడీ గడచిన బోర్డు సమావేశంలోనే నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో సోషల్ మీడియాలో తిరుమలపై వచ్చే ప్రతి పోస్టుపై నిఘా పెట్టాలని టీటీడీ విజిలెన్స్ వింగ్ ఇప్పటికే పోలీసులకు సూచించింది. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రచారం చేసే యత్నాలపై ఉదాహరణాత్మక చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టంచేస్తున్నారు.

# గుంటూరులో బీసీ హాస్టల్ కలకలం

**- 47 మంది విద్యార్థులకు అస్వస్థత**


**దర్యాప్తు ఆదేశించిన మంత్రి సవిత**



**తొవ్వ అమరావతి .అక్టోబర్ 10**
గుంటూరు జిల్లా అన్నపర్రులోని బీసీ హాస్టల్‌లో ఒక్కసారిగా విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో కలకలం రేగింది. మొత్తం 106 మంది విద్యార్థులు ఉన్న ఈ హాస్టల్‌లో గత రెండు రోజులుగా పలువురు విద్యార్థులు వాంతులు, జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ ఉదయం పరిస్థితి మరింత విషమించడంతో 47 మంది విద్యార్థులను అత్యవసరంగా స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. మరికొందరు ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించబడ్డారు. విద్యార్థుల్లో ఐదుగురు పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు షిఫ్ట్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను అధికారులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెంటనే స్పందించారు. విద్యార్థులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిమిషానికోసారి మానిటర్ చేయాలని కలెక్టరేట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్‌లో అందిస్తున్న తాగునీరు, ఆహార నాణ్యతపై అనుమానాల నేపథ్యంలో ఆ సాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. స్థలంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి విజయలక్ష్మి, తహసీల్దార్ హేనా ప్రియ, డిప్యూటీ తహసీల్దార్ కరిముల్లా, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ చంద్రశేఖర్ వంటి అధికారులు క్యాంప్ నిర్వహిస్తూ పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. విద్యార్థుల స్థితిగతులన్నీ ప్రత్యక్షంగా మంత్రి సవితకు రిపోర్ట్ చేయాలని సూచించారు. స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతుంది. హాస్టల్‌లో ఆహార నాణ్యత, తాగునీటి సరఫరా, పరిశుభ్రతపై ప్రశ్నలు ఉత్థపిస్తున్నాయి. తల్లిదండ్రులు హాస్టల్ వసతి సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం జరిగిందా? లేక మరో అంతర్గత కారణం ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ విభాగాల సంయుక్త దర్యాప్తుతో నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గంజాయి పట్టివేత

**శంషాబాద్ రూరల్, అక్టోబరు 10:**



శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని(హైడ్రోఫోనిక్) డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. డీఆర్ఐ అధికారుల వివరాల మేరకు.. బ్యాంకాక్ నుంచి 6ఈ 1068 విమానంలో తమీమ్ అన్సారీ ఇబ్రహీం, షేక్ రేష్మా అనే ఇద్దరు ప్రయాణికులు శుక్రవారం తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎయిర్‌పోర్టులో ఆ ఇద్దరి బ్యాగులను డీఆర్ఐ అధికారులు తనిఖీ చేశారు. వారి వద్ద 2 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.2 కోట్లు ఉంటుందని చెప్పారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వేగం కొత్త రికార్డు

**- పట్టణాభివృద్ధిపై ప్రభుత్వ భారీ మదుపు - భవిష్యత్‌కు ఎలక్ట్రిక్ నగరంగా హైదరాబాద్ లక్ష్యం**

**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**
హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం వేగంగా దూసుకెళ్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఆయన, ఇటీవల ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి 177 కోట్ల రూపాయలకు అమ్ముడవ్వడం నగర పెట్టుబడి అవకాశాలపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఇలా భూమి విలువ రికార్డు స్థాయిలో ఉండటం ద్వారా హైదరాబాద్ దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని వ్యాఖ్యానించారు.ప్రతి సంవత్సరం పట్టణాభివృద్ధికి బడ్జెట్‌లో 10 వేల కోట్లు కేటాయిస్తున్నామని, మురుగునీటి శుద్ధి ప్రాజెక్టులు మరియు తాగునీటి అవసరాల కోసం అదనంగా 13 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇతర నగరాల్లో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, నిరంతర మంచినీటి అందుబాటు జరుగుతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నగర రవాణా వ్యవస్థను పూర్తి స్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులతో నడిపే దిశగా ప్రణాళికలు కొనసాగుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు అమల్లోకి తీసుకువచ్చామని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ప్రధాన



శక్తిగా మారిందని, రియల్టర్లు మరియు బిల్డర్లు సంపద సృష్టించేవారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. హైదరాబాద్ వంటి మహానగరంలో భూమి ఎకరం 177 కోట్లు పలుకుతుండటం నగర విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడిదారుల నమ్మకం, భవిష్యత్ అవకాశాలన్నింటిని స్పష్టంగా చూపుతోంది.

# రాష్ట్ర డీజీపీ ఎదుట ముగ్గురు కీలక మావోయిస్టుల లొంగుబాటు

**- ప్రధాన స్రవంతిలోకి అడుగుపెట్టిన మాజీ దళ నాయకులు**

**- మూడు దశాబ్దాల మావోయిస్టు జీవితం తర్వాత సాధారణ జీవనానికి మళ్లిన జోడీ**

**- ఇప్పటి వరకు 403 మంది మావోయిస్టుల లొంగుబాటు - డీజీపీ శివధర్ రెడ్డి వివరాలు**

**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**
తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు సీనియర్ మావోయిస్టు నాయకులు లొంగిపోవడం చర్చనీయాంశమైంది. కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని పేరుతో పనిచేసిన ఈ ముగ్గురు, సైద్ధాంతిక విభేదాలు, కుటుంబ జీవితంపై ఆకాంక్ష, పోలీసుల పునరావాస పిలుపు నేపథ్యంలో ప్రధాన స్రవంతిలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడిరచారు. డీజీపీ వివరాల ప్రకారం, కుంకటి వెంకటయ్య 1990 ప్రాంతంలో పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరి మూడు దశాబ్దాల పైగా కీలక బాధ్యతలు నిర్వహించాడు. రైతు, కూలీ ఉద్యమాల ద్వారా ప్రభావితమై మావోయిస్టు మార్గాన్ని ఎంచుకున్న అతడు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన పునరావాస అవకాశాలను స్వీకరించాలని నిర్ణయించుకున్నాడు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు చిన్న వయస్సులోనే విప్లవ గీతాల ప్రభావంతో మావోయిస్టు దళాల్లో చేరాడు. 1993లో నర్సంపేట దళంలో పనిచేసి అనంతరం అనేక హోదాల్లో



కొనసాగాడు. అతని భార్య గంగ కూడా అదే దారిలో చేరి ఆయుధ మార్గంలో కాలం గడిపింది. వారు ఇద్దరూ కలసి కుటుంబ జీవితం కోసం లొంగిపోయారు. ఇటీవలి కాలంలో మొత్తం 403 మంది మావోయిస్టులు లొంగివచ్చినట్లు డీజీపీ వెల్లడిరచారు. ప్రభుత్వం అందించే పునరావాస సౌకర్యాలు, సామాజిక భద్రత హామీలు, కొత్త జీవితానికి మార్గం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# తగ్గేదేలే... హైదరాబాద్ రియల్ ఎస్టేట్ దూసుకెళ్తోంది

**పితృపక్షాల్కెనా అమ్మకాల జోరు తగ్గని హైదరాబాద్ రియల్టీ మార్కెట్**

**సెప్టెంబర్‌లో రూ.4,804 కోట్ల గృహ లావాదేవీలు**

**70 శాతం వృద్ధి నమోదు**

**కోటి రూపాయల పైబడిన ఇళ్ల కొనుగోళ్లలో 151 శాతం పెరుగుదల**

**రిజిస్ట్రేషన్లలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఆధిపత్యం**

**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**
హైదరాబాద్ నగరంలో ఆస్తి మార్కెట్ మరింత వేగం పుంజుకుంది. సాధారణంగా కొనుగోళ్లు మందగించే పితృపక్షాల కాలంలో కూడా నగరవాసుల నుంచి భారీగా స్పందన రావడం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉత్సాహపరుస్తోంది. సెప్టెంబర్ నెలలో జరిగిన గృహ రిజిస్ట్రేషన్ల మొత్తం విలువ రూ.4,804 కోట్లకు చేరుకోవడం ఈ జోరు ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి చాలుతుంది. నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదిక ప్రకారం, ఇది గతేడాదితో పోలిస్తే 70 శాతం అధికం. సాధారణ మధ్యతరగతి కొనుగోళ్ల కంటే విలాసవంతమైన గృహాల కొనుగోళ్లపైనే నగరవాసుల దృష్టి కేంద్రీకృతం అవుతోంది. కోటి రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు 151 శాతం పెరగడం ఇదే ధోరణిని స్పష్టం చేస్తోంది. మొత్తం లావాదేవీలలో ఈ ప్రీమియం సెగ్మెంట్ వాటా 53 శాతానికి చేరడం మార్కెట్ గమనాన్ని పూర్తిగా మార్చేస్తోంది. రిజిస్ట్రేషన్ల సంఖ్యలోనూ గణనీయమైన పెరుగుదల నమోద్కెంది. మొత్తం నివాస గృహాల రిజిస్ట్రేషన్లు 35 శాతం పెరిగినట్లు నివేదిక చెబుతోంది. నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ శిశిర్ బైజల్ ఈ వివరాలపై స్పందిస్తూ, “హైదరాబాద్ మార్కెట్ తన బలం నిరూపించుకుంటోంది. సీజనల్ ప్రెషర్లకు లొంగకుండా మార్కెట్ వేగం నిలకడగా కొనసాగుతోంది. పెద్ద ఇళ్లు, వ్యక్తిగత స్థలాలకు డిమాండ్ పెరగడం జీవనశ్కెలి మార్పులకు నిదర్శనం” అని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ అయిన ఇళ్ల విస్తీర్ణం కూడా గమనార్హ అంశం. 1,000 నుంచి 2,000 చదరపు అడుగుల మధ్య



గృహాలే ఎక్కువగా కొనుగోలు అవుతున్నాయి. ఇంతకుముందు పెద్ద ఇళ్లపై ఆసక్తి తక్కువగా ఉన్నా, ఇప్పుడు 2,000 చదరపు అడుగులకు పైబడిన ఇళ్ల కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. గతేడాది 13 శాతం మాత్రమే ఉన్న ఈ విభాగం ఈసారి 15 శాతానికి చేరింది. అంటే స్థల అవకాశాలు, ప్రీమియం ల్కెఫ్‌స్టైల్‌పై ధనవంతుల వర్గం అధికంగా దృష్టి పెడుతున్నట్లు అర్థమవుతోంది. భౌగోళికంగా చూస్తే రిజిస్ట్రేషన్లలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు ముందంజలో ఉన్నాయి. రంగారెడ్డిలో 45 శాతం, మేడ్చల్-మల్కాజిగిరిలో 40 శాతం, హైదరాబాద్ నగర పరిధిలో 14 శాతం రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఐటి ఉద్యోగుల స్థిరపడే ఆసక్తి, మెట్రో కనెక్టివిటీ, రింగ్ రోడ్ ప్రభావం, కొత్త వాణిజ్య కేంద్రాల అభివృద్ధి కలిసి ఈ ప్రాంతాల్లో ఆస్తుల కొనుగోళ్లకు ఊపునిచ్చాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఇప్పుడు కేవలం గృహావసరం కోసం మాత్రమే కాక, భద్రమైన పెట్టుబడి అవకాశంగా మారుతోంది. పెట్టుబడి దారులు, ఎన్‌ఆర్‌ఐలు, హైఎండ్ ప్రొఫెషనల్స్‌ఒకే దిశగా చూస్తున్నారు. నగర అభివృద్ధి వేగం, ప్రభుత్వ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, కొత్త అవకాశాలుఇవి అన్నీ కలిసి హైదరాబాద్‌ను దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ కేంద్రంగా నిలబెడుతున్నాయి.

# జూబ్లీహిల్స్ టిక్కెట్‌పై అసంతృప్తి

**- అంజన్ కుమార్ యాదవ్‌ను బుజ్జగించిన కాంగ్రెస్ అగ్రనేతలు**



**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఇంట్లో రాజకీయ సందడి నెలకొంది. పార్టీ నిర్ణయంపై మనస్తాపానికి గురైన అంజన్ కుమార్‌ను ఒప్పించేందుకు ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ తదితరులు ఆయన నివాసం చేరుకున్నారు. టిక్కెట్‌ను నవీన్ యాదవ్‌కు కేటాయించాల్సిన పరిస్థితేంటో వివరించారు.తనెప్పుడూ పార్టీకి విరుద్ధంగా నడుచుకోలేదని, కష్టకాలంలో కూడా కాంగ్రెస్‌కు అండగా నిలిచానని అంజన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. “పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వెనక్కి తగ్గలేదు. ఇప్పుడు నన్ను పక్కన పెట్టడం బాధ కలిగించింది. నేను సీనియర్ నాయకుడిని, ఎప్పుడూ ఓటమి చవిచూడలేదు. ఇప్పుడు అవకాశం ఇస్తే గెలిచేవాడిని” అని ఆయన వ్యాఖ్యానించారు. కరోనా సమయంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ, ఆ సమయంలోనే తన ప్రాణం మీదకు వచ్చిందని, అయినా పార్టీ కోసం పని ఆపలేదని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే లక్ష్యమని, ఆ దిశగా పార్టీ బలపడాలంటే త్యాగం చేసిన నాయకులను గుర్తించాలని ఆయన సూచించారు. తాను హైదరాబాద్ కాంగ్రెస్ కోసం ఎన్నో సంవత్సరాలు శ్రమించానని, రెండుసార్లు జిల్లా అధ్యక్షుడిగా పని చేశానని చెప్పారు. అంజన్ కుమార్ పోటీ చేస్తే మంచిదని అనుకుంటున్న వారిలో తానే ముందున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా ముందు స్పష్టం చేశారు. “హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి అంజన్ గారు పెద్ద బలమయ్యారు. ఆయన నాయకత్వం పార్టీకి అవసరం. ఉప ఎన్నికల్లో పార్టీ బలంగా పోటీ చేస్తుంది” అని చెప్పారు. ఈ పరిణామాలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు కాంగ్రెస్ చర్చలు వేడెక్కాయి. అంజన్ కుమార్ బుజ్జగింపుతో పార్టీ లోపల సంక్షోభం తగ్గుతుందో లేదో చూడాలి.

# భూపతి రెడ్డి కుటుంబానికి సీఎం పరామర్శ

**తల్లి లక్ష్మీ నరసమ్మ ద్వాదశ దినకర్మలో శోకసంద్రం**

**ప్రజాప్రతినిధుల హాజరుతో కార్యక్రమానికి గౌరవం**

**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**



కుటుంబానికి ప్రోత్సాహం.. పార్టీ మద్దతు కొనసాగుతుందన్న హామీ నిజామాబాద్ జిల్లా వీరన్నపల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిజామాబాద్ (గ్రామీణ) ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నరసమ్మ గారు ఇటీవల కన్నుమూయగా, కుటుంబ సభ్యులు ఇంకా ఆవేదనలోనే ఉన్నారు. ఈ క్రమంలో కుటుంబానికి ఆత్మస్థైర్యం చేకూర్చడానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా హాజరై పరామర్శించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ద్వాదశ దినకర్మ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి లక్ష్మీ నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు. భూపతి రెడ్డి గారితో మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో ప్రభుత్వం, పార్టీ, ప్రజాప్రతినిధులు తమతో ఉన్నారని భరోసా ఇచ్చారు. తల్లిని కోల్పోవడం ఎవరికి అయినా జీవితంలో అత్యంత లోటని, అలాంటి సమయంలో బలంగా నిలబడాలని సూచించారు.

**ప్రజాప్రతినిధుల హాజరుతో కార్యక్రమానికి గౌరవం**

ఈ కార్యక్రమానికి మంత్రి ధనసరి అనసూయ సీతక్క, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీనియర్ నేత మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. స్థానికంగా భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అనుచరులు హాజరై భూపతి రెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు. కుటుంబానికి ప్రోత్సాహం.. పార్టీ మద్దతు కొనసాగుతుందన్న హామీ నేతలు మాట్లాడుతూ లక్ష్మీ నరసమ్మ సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ తనయుడిని ప్రజాసేవలో ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆత్మీయత, ఆవేదన, రాజకీయ ఐక్యత ఏకకాలంలో కనిపించాయి.

# ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి సాగు సంచలనం

**- గిరిజన రైతు అరెస్టు - పక్కా ప్రణాళికతో పోలీసుల దాడులు**

**- రూ.1 లక్ష విలువైన గంజాయి మొక్కల స్వాధీనం**

**తొవ్వ డెస్క్ .అక్టోబర్ 10:**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిషేధిత గంజాయి సాగు వెలుగులోకి రావడంతో స్థానికంగా పెద్ద దుమారం రేగింది. తిర్యాణి మండలం పరిధిలోని కొద్దుగూడ గ్రామంలో గంజాయి మొక్కలను దాచిపెట్టి సాగు చేస్తున్నారనే సమాచారం సిద్ధాంత ప్రాతిపదికన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రహస్యంగా పర్యవేక్షణ నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునే పోలీసులు గ్రామానికి చేరుకుని పొలాలను చెక్ చేశారు. కంది పంటల మధ్య చాకచక్యంగా దాచిన గంజాయి మొక్కలు గుర్తించడంతో అధికారులు అక్కడికక్కడే వాటిని ఉపం సహా తొలగించారు. అత్రం పాపరావు అనే గిరిజన రైతు ఈ సాగుకు



యత్నించినట్లు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ప్రకారం సుమారు 10 గంజాయి మొక్కలను పెంచినట్లు గుర్తించారు. వాటి విలువ మార్కెట్‌లో దాదాపు ఒక లక్ష రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. స్థానికంగా మాత్రం “పంట నష్టాలు, ఆదాయం లేక రైతు ఇలాంటి మార్గానికి వెళ్లాడేమో” అనే చర్చ మొదల్కెంది. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సాగులో మరెవరైనా ప్రమేయం ఉందా? ఎవరైనా కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చారా? అన్న కోణాల్లో విచారణ కొనసాగుతోంది. కొద్దుగూడ గ్రామం పరిసర ప్రాంతాలను పోలీసులు డ్రోన్ సర్వే ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కూడా సమాచారం. స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ “ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే ఇలాంటి సాగులు అడవిప్రాంతాల్లో పెరిగిపోతాయి” అంటున్నారు. పోలీసులు మాత్రం “నిషేధిత పంటలపై జీరో టాలరెన్స్” విధానంతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం చేశారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోర్టు ప్రాంగణంలో అవగాహన సదస్సు



యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 10:

మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు రామన్నపేట కోర్టు ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మజీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం సీనియర్ సివిల్ కోర్టు జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవునికి మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యం అన్నారు. పుట్టుకతో వచ్చిన మానసిక వికలాంగులత్వమే కాదు సాఫీగా సాగుతున్న జీవితంలో ఎదురయ్యే సమస్యల వల్ల కూడా మానసికంగా అనారోగ్యం పాలవుతారన్నారు. అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి మానసికంగా, శారీరకంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఉండాలంటే రెండింటినీ బ్యాలెన్స్ చేసుకునే విధంగా ఉండాలి, ఏ ఒక్కటి కూడా సపోర్ట్ చేయకపోయినా ఇబ్బందుల ఎదురయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. జీవితం ఎక్కడికో దారితిని జీవితాలు కోల్పోయే అవకాశం ఉన్నదన్నారు. ఎవరైనా మానసికంగా అనారోగ్యంతో ఇబ్బందీ పడుతున్న వారికి సైకలాజికల్ గా చికిత్స అందితే వారి జీవితాలు సాఫీగా సాగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రామదాసు, ఎన్.స్వామి, రమేష్, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోర్టుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన ఎక్స్ ప్రెస్ నిలుపుదలకు కృషి చెయ్యాలని వినతి



తొవ్వ గార్ల అక్టోబర్ 10బీ

గార్ల రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాలు కల్పన, శాతవాహన ఎక్స్ ప్రెస్ నిలుపుదల చెయ్యాలని రైల్వే ప్రయాణికుల కమిటీ డి ఆర్ ఎం గోపాల్ కృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. కొత్త రైల్వే లైన్ల కారణంగా రాంపురం పరిసర ప్రాంతాల ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. డి ఆర్ ఎం వినతి కి సానుకూలంగా స్పందించి, విచారణకు ఆదేశాలు జారీ చేశారు.గార్ల రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,గార్ల రైల్వే స్టేషన్ రెండువైపులా ఫ్లాట్ ఫారం పొడిగించాలని,డిస్ప్లే సౌకర్యం కల్పించాలని,ఈ కార్యక్రమంలో గార్ల రైల్వే ప్రయాణికుల తరఫున ప్రముఖులు, పానుగంటి రాధాకృష్ణ, ఏసు మల్ల రాజశేఖర్,కే,ఈశ్వర్ లింగం, ముదులాకర్ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీన జీతాలు అందించాలని ప్లే కార్డులతో నిరసన



యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 10:

ఒకటో తేదీన జీతాలు అందించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వైద్యులు వైద్య సిబ్బంది ఆసుపత్రి ముందు ప్లే కార్డులతో నిరసన తెలుపుతూ మౌన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు రావిటి సతీష్ కుమార్ మాట్లాడుతూ నెల నెల సకాలం లో జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. పదవ తేదీ దాటిన నేటి వరకు జీతాలు అందలేదని వాపోయారు. వెంటనే డి ఎస్ హెచ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దేవేందర్, నవీన్ సింగ్, రజిని, నర్సింగ్ సూపర్డెంట్ రాణి, వైద్య సిబ్బంది జే ఏ శ్రీనివాస్, , రేడియోగ్రాఫర్ శ్రీనివాస్, ఉదయ్ రాజ్, వాసంతి, నర్సింగ్ ఆఫీసర్స్ సుశీల వసంత, మారమ్మ, సునీత, భూపాల ,శ్యామల , రాధ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దూసరి కర్ణాకర్ జన్మదిన వేడుకలు



నర్సంపేట, సెప్టెంబర్ 10, తొవ్వ న్యూస్:

నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు దూసరి కర్ణాకర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి విచ్చేసి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ .ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవండ్ల రాంబాబు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాంపల్లి వెంకటేష్ గౌడ్, నాయకులు గద్ద అఖిల్, లక్క శ్రీశైలం, కట్ల కిషోర్,సన చంద్రశేఖర్, ఎండీ ఇమ్రాన్, బానోత్ సాయికుమార్, కందిమల్ల ఉమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దన రమేష్....



చెన్నారావు పేట, సెప్టెంబర్ 10, తొవ్వ న్యూస్:

గూడూరు మాజీ జెడ్పిటిసిని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ ప రామర్శించారు.గూడూరు మండలం మదన పురం గ్రామానికి చెందిన అడ్వకేట్ మాజీ జెడ్పిటిసి కోడిదల సంజయ్ కుమార్ తండ్రి కోడిదలరాములు మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..?ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ సర్పంచ్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భుక్య భాస్కర్ మాజీ వార్డు సభ్యులు మేడి సంతోష్ హంస వినోద్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక వేలం పాట..

## -తాహశీల్దార్ నాగరాజు.



**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 10.**

మండల ప్రజలకు,భవన నిర్మాణ యజమానులకు బయ్యారం మండలంలో పోలీస్ స్టేషన్ నందు పట్టివేతకు గురి అయిన ఒక ట్రాక్కు ఇసుక బయ్యారం పోలీస్ స్టేషన్ నందు ఉన్నందున వేలం ద్వారా విక్రయం చేయబడునని మండల తహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13న ఉదయం 11:00 గంటలకు వేలం పాట నిర్వాహించబడును. కావున ఆసక్తి ఉన్నవారు ఇట్టి వేలంలో పాల్గొన వచ్చునని శుక్రవారం తెలిపారు.వేలం -నిబంధనలు. ఇసుక వేలం పాట పాడిన వారు వెంటనే వేలం పాట మొత్తం సొమ్మును చలనా రూపంలో చెల్లించవలేనని,ఇసుక మండల పరిధి దాటి పోరాదని,సరియైన ధర రాకపోతే ప్రభుత్వం వారికి వేలం రద్దు చేసే అధికారం కలదు.అన్ని విషయములో తుది నిర్ణయం తహశీల్దార్ కు ఉండునని తెలుపనైనది.ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చాన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఒక డ్రామా...

-దశబ్దాలు అధికారంలో ఉండి ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పాటు పడిందా..?

-బిఆర్ఎస్ నాయకులు యరసంగి పాపయ్య.



బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 10.

య మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి, గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారే తప్ప,బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని బిఆర్ఎస్ మండల నాయకులు యరసంగి పాపయ్య ఆరోపించారు.శుక్రవారం అయన మాట్లాడుతు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి,తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించారన్నారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారని,రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి,మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు విషయంలో ఢిల్లీలో కొట్లాడి, పార్లమెంట్ లో చట్టం చేయించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలని అన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం, గంజాయి మత్తులో 8 ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డ దుండగుడు



తొవ్వ : 10 అక్టోబర్,ఎల్బీనగర్ ప్రతినిధి:

హైదరాబాద్‌లో దారుణం,గంజాయి మత్తులో 8 ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డ దుండగుడువివరాల్లోకి వెళితే హైదరాబాద్%-%సైదాబాద్ పరిధిలోని సింగరేణి కాలనీలో కూతురు(8), కుమారుడు(7) లతో నివసిస్తూ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న దంపతులు.దంపతులిద్దరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో, ఇద్దరు చిన్నారులను ఇంటికి పిలిచిన యువకుడు.సోదరుడి ముందే బాలికపై అత్యాచారానికి పాల్పడి, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించిన నిందితుడు.బాలిక అనారోగ్యానికి గురవ్వగా, నిలదీసిన తల్లిదండ్రులకు వాస్తవాన్ని చెప్పిన చిన్నారి తమ్ముడు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహాయంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు.

# బిసి లు ఐక్యంగా ఉద్యమించాలి



తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10

రహదారి పైన ప్రజా సంఘాలు నాయకులు కంబాల పెల్లి భాస్కర్. మాట్లాడుతూ బీసీ సంఘాలు ఎస్సి దళిత సంఘాలు ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం ఎన్నికలు జరపాలని ఎన్నికల షెడ్డులు విడుదల చేసినప్పుడు కొంతమంది స్వార్థ నాయకులు హైకోర్టులో పిటిషన్ వేసి బీసీలకు నోటి కాడి బుక్క అదరగొట్టి ఎన్నికలు ఆపినారు ఇది అప్రజాసామికం భారతరత్న డి. ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించి బీసీలకు ఆ రోజు అనుకులాంగా 27'/.అనుకూలంగా ఈ రోజు 70 శాతం ఉన్న బీసీలు 42 శాతం కల్పిస్తే వీరికి వచ్చిన బాధ ఏమిటి బీసీలలో ఐక్యమత్యం లేకపోవడమే దీనికి కారణం బీసీ బిడ్డలారా మన అందరం ఎస్సీ ఎస్టీ బీసీ అందరం రాజ్యాధికారం దిశగా మనమందరం ముందుకు పోవాల్సిన అవసరం ఉన్నది బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న ఆశయం కొరకు ముందుకు వెళ్లాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు కలిసి ముందుకు వెళ్లాలని సమయంఆసన్నమైంది వడ్డించేవాడు మనవాడు అయితే %జుఔజూ% /రిజర్వేషన్లకు 15 శాతం ఉన్న మంది 10% రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రం 8%ప్త% /1/ 2019 న కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందినది మరుసటి నాడు 9%ప్త% 1 2019 లోకసభలో బిల్లుప్రవేశపెట్టినారు నాలుగు గంటల చర్చ తోనే బిల్లు ఆమోదం పొందింది 10/01 2019 103వ రాజ్యాంగ సవరణ అనంతరం రాజ్యాంగ సవరణ అనంతరం 12/1/2019 రోజున ఆమోదం పొందింది 14/1/2019 నాడు అమల్లోకి వచ్చింది ఎవరు కోరకుండా పోరాటం చేయకుండా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చారు ఇప్పుడు 70 శాతం ఉన్న బీసీలు 42 శాతం వాటా అడుగుతే దీనిమీద కోర్టుకు వెళ్లి ఆపడం బీసీ బిడ్డలకు ద్రోహం చేయడమే ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కంబాల పెల్లి భాస్కర్ ప్రజాసంఘాల అధ్యక్షుడు అశ్వాల బాలరాజ్ మన ఆలోచన సమితి చిందం శ్రీశైలం రైతు సంఘం అధ్యక్షులు వంగల కృష్ణ టిడిపి నాయకులు మొగిలి మహేష్ బీసీ జేఏసీ పసుల కృష్ణయ్య మల్గా లింగం మొగిలి శ్రీశైలం యాదవ సంఘం పొట్టి యాదయ్యగజ్జి ఐలయ్య సత్తయ్య మంకు వినోద్ టిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మల్లేష గడ్డంరాజేష్ చంద్రయ్య గౌడ్ పూసల సంఘం లింగం కుర్ర రాజు నాయక్ గ్యార పాండు తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఒక డ్రామా....

### జి ఎం పి ఎస్ చైర్మన్ చిందం జంగయ్య

### -దశబ్దాలు అధికారంలో ఉండి ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల గురుంచి ఆలోచన చేయని కాంగ్రెస్



తొవ్వ, ప్రతినిధి,, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10

మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి, గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారే తప్ప,బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని జి ఎం పి ఎస్ చైర్మన్ చిందం జంగయ్య ఆరోపించారు.శుక్రవారం అయన మాట్లాడుతు డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి,తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించారన్నారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారని,రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపి,మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు విషయంలో ఢిల్లీలో కొట్లాడి, పార్లమెంట్ లో చట్టం చేయించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలని అన్నారు.

## బీసీ బిల్లుకు ప్రధాన అడ్డంకి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు,

**నిరసన వ్యక్తం చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ**

**బీసీలు ఆ రెండు పార్టీలను బొంద పెట్టడం ఖాయం,**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 10,

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర పన్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆలయ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల రిబ్బన్ బ్యాడ్జీలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని రాజకీయ ఎదుగుదల కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంటే బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు అందుకు విరుద్ధంగా బీసీలు ఎదిగేందుకు ఇష్టం లేని ఆ రెండు పార్టీలు అడ్డంకిగా మారి కుట్రలు పన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కులగనన చేసిన తర్వాతనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతోనే గవర్నర్ కు బిసి బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిందని బిల్లును ఆమోదించకుండా గవర్నర్ తన దగ్గరే ఉంచుకోవడం దుర్మార్గపు ఆలోచన అని ఆయన అన్నారు. రాజ్యాంగ సంస్థలను తమ జేబులో పెన్నులాగా బిజెపి కేంద్ర ప్రభుత్వం వాడుకుంటుందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి ఆటలు ఎన్నాళ్ళు సాగవు అని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. రాజకీయం ఈ రోజుల్లో చాలా డబ్బులుతో కూడుకున్నదని అన్నారు. బీసీలు రాజకీయం చేసే విధంగాఅ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతోన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లుని గవర్నర్ కు పంపిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనుకుంటున్నా వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమ ములో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కురవి టౌన్ కార్యదర్శి.తురక రమేష్, బుడమ వెంకన్న, టి రమేష్, సీనియర్ నాయకులు దుదికట్ల సారయ్య, కన్నే వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు,నిలుగొండ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఆటోమొబైల్ షాప్ లో నగదు అపహరణ,

**దొంగతనం జరిగిన షాపును పరిశీలించిన రెండవ ఎస్ఐ**

**షాపులకు రెండు వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి,**

**షాపుల్లో విలువైన వస్తువులు నగదు ఉంచరాదు,**

**ఎస్ ఐ గంద్రాతి సతీష్,**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 10,

మహబూబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో పాత బస్టాండు సహకార ఆంధ్ర బ్యాంకు కాంప్లెక్స్ లో సాయి ఆటోమొబైల్ షాపులో దొంగతనం జరిగినట్లు కొంత నగదు అపహరించినట్లు ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి ఆటోమొబైల్ షాప్ లో దొంగతనం జరిగినట్లు షాప్ యజమాని పూర్ణచందర్ రెడ్డి గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగానే రెండవ ఎస్సై విజయ్ కుమార్ సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. షాపులో కొంత నగదు దొంగలు అపహరించక పోయినట్లు షాపు యజమాని తెలిపాడని ఆయన పేర్కొన్నారు. రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి షాప్ కు తాళాలు వేసి ఇంటికి అయ్యగారి పల్లి వచ్చి మరుసటి రోజు శనివారం ఉదయం షాపు తెరిచి వెనక వైపుకు వెళ్ళగానే తలుపులు తెరిచి పగలగొట్టి ఉన్నది గుర్తించి పోలీసులకు సమాచారం షాప్ యజమాని ఇచ్చునట్లు తెలిపారు,తొవ్వ న్యూస్ ప్రతినిధితో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంద్రాతి సతీష్ మాట్లాడుతూ షాపు యజమానులు షాపులకు ప్రధాన రహదారుల ప్రక్కన ఉన్న గృహాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామని తెలిపారు. గతంలో గోల్డ్ షాప్ లో దొంగలు పడ్డప్పుడు షాప్ యజమానులు అదరికి సీసీ కెమెరాలు అమర్చకోవాలని సూచించామని ఇంతవరకు ఏ ఒక్క షాపు వాళ్లు కూడా సీసీ కెమెరాలు అమ్ముచుకోలేదని అన్నారు. రాత్రి 11:30 గంటల నుంచి గస్తీ (పెట్రోలింగ్) చేస్తున్నామని అన్నారు. దొంగతనం జరిగిన సంఘటన ను తెలిసినవారా బయటివారా అనేది దర్యాప్తులో తేలుతుందని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. సాయి ఆటోమొబైల్ షాపు పక్కన షాపుల తలుపులు దొంగలు పగలగొట్టారని ఆ షాపుల్లో ఏమి తీసుకెళ్లలేదని తెలిపారు. ప్రజలు షాపుల యజమానులు పోలీసులకు సహకరించేనే ఏ పనైనా చేయగలమని ఆయన అన్నారు

# శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 100 వ జన్మదిన వేడుకలు,

**సాయి మందిరంలో నిర్విరామంగా 100 గంటల భజనలు,**

**. ఘనంగా పుట్టపర్తి సత్యసాయిబాబా కీర్తనలు,**

**ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ గుప్తా,**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 10:

పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి బాబా నూరవ జన్మదిన వడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రముఖ దంత వైద్య నిపుణులు సంఘ సేవకర్త గ్రహణ మొర్రి బాధితుల ఆప్తుడు డాక్టర్ అనిల్ గుప్తా తెలిపారు. శుక్రవారం శ్రీ సత్య సాయి బాబా నూరవ జన్మదినాన్ని పురస్కరించుకొని సాయి మందిరంలో నిర్విరామంగా 100 గంటలు అఖండ భజనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ భజనలకు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సత్య సాయి బాబా భజన కీర్తనలు ఆలపించారు. ఈ భజన కార్యక్రమాలు 12వ తేదీ ఆదివారం ఆరు గంటల 30 నిమిషాల వరకు కొనసాగుతుందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న సత్యసాయి భక్తులు 100 గంటల అఖండ భజనకు తరలి రావాలని అన్నారు. మానవుడికి భక్తి ముక్తి రెండు అవసరమే. దేవుని సన్నిధిలో ఉన్న పది నిమిషాలు అయినా మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. మనసుని కేంద్రీకరించి దేవుని ఫోటో ఎదురుగ కూర్చొని నిమగ్నంతో ఉంటే మానవుడికి ఎంతో ప్రశాంతత కలుగుతుందని పొద్దుందాక కష్టపడి ఉన్న మనిషికి ఎంతో తేలికైన శరీరం ఉంటుందని అన్నారు. భక్తి మార్గంలో నడిచే మానవుడు ఎన్నటికీ చెడిపోడు భగవంతుడు ఎప్పుడూ మనకు అండగా ఉంటాడని అన్నారు. ఈ భజన కార్యక్రమంలో రవీందర్ గుప్తా దంపతులు,

## యూరియా మోతాదుకు మించి వాడకూడదు

### ఏ ఓ వినయ్ కుమార్



తొవ్వ, నర్సింహులపేట. అక్టోబర్. 10

మండలంలో పడమటి గూడెం మరియు పెద్ద నాగారం గ్రామలలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి వరి పొలాలను పరిశీలించటం జరిగింది, అందరు రైతులు వరి సన్నాలు వేసినారు, సాంబామాసూరి రకం బ్యాక్టీరియా తెగులు తట్టుకొనే స్వభావం లేదు. వాతావరణం అనుకులించక పోవటం వలన యూరియా మొతాదుకి మించి వేసినట్లయితే మబ్బులతో కూడిన వాతావరణంతో పాటు, చిరుజల్లులు పడటం వలన ఈ బాక్టీరియా తెగులు ఆకులు చివరి నుండి ఎండు కుంటూ కిందకు వస్తుందని వివరించారు. ఈ లక్షణాలు కనిపించినపుడు అస్సలు యూరియా వెయ్యవద్దని రైతులకు సూచించారు.

**నివారణ**

1. ఈ సమయం లో యూరియా వెయ్యవద్దు.
2. మురుగు నీరు నిలవ ఉండకుండా. ఎప్పటి కప్పుడు మురుగు నీరు బయటకు పంపించి కొత్త నీరు పెట్టుకువాలని అన్నారు.
3. పోటాష్ ఎరువులు ఎకరాకు 20 నుండి 25 కేజీ లు వేసుకోవాలని సూచించారు.
4. అప్పటికి అదుపు కాకపోతే పోషామైసిన్ లేదా బాక్ట్రీయ మైసిన్ లేదా ప్లాంటోమైసిన్ ఎకరాకు 40 గ్రాములు పిచకారి చెయ్యాలి, వారం లో రెండు సార్లు పిచకారి చేసుకోవాలని తెలిపారు.
5. సుంకూ పోసుకోకపోతే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు ఒక లీటర్ నీటికి మరియు ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు ఒక లీటర్ కి కలిపి పిచకారి చెయ్యాలని అన్నారు.
6. సుంకూ పోసుకున్న తరువాత కాపర్ మందును అసలు పిచకారి చెయ్యవద్దని వివరించారు.

ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ వెంట వ్యవసాయ విస్తరణ అధికారి డి. మౌనిక, రైతులు అశోక్ రెడ్డి, బిక్షం తదితరులు పాల్గున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన గర్దాస్ విక్రమ్



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 10**

రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన యువకుడు నల్ల శంకర్ అకాల మరణం చెందగా ఇంద్ర పాల నగరం గ్రామ యువకుడు గర్దాస్ విక్రమ్ వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవ్వ నరసింహ, సింగన బోయిన దశరథ, వీర్లపల్లి మల్లయ్య, గొల్లపల్లి యాదయ్య, నల్ల స్వామి, గర్దాస్ సతీష్ , పుట్టల సాయి, ఎలిమినేటి నరేష్, గర్దాస్ శ్రీకాంత్, సాయి, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**యాదాద్రి జిల్లా:వలిగొండ : తొవ్వ ప్రతినిధి:అక్టోబర్ 10**

వలిగొండ మండల కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం శివ సాయి ఫంక్షన్ హాల్లో పద్మశాలి కులస్తులు సమక్షంలో ఘనంగా జరిగినది.గౌరవ అధ్యక్షులుగా సాయిని యాదగిరి, అధ్యక్షులుగా గంజి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు దొంత శ్యామ్ సుందర్, కందగట్ల వెంకటేశం. ప్రధాన కార్యదర్శి రచ్చ సంతోష్, కోశాధికారి నామాల జగన్మోహన్,సహాయ కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, సంస్కృతిక కార్యదర్శి యలగందుల లెనిన్, డైరెక్టర్లు పెండెం విగ్నేష్ , గంజి ఉపేందర్, గర్దాస్ మనోహర్, బడుగు లింగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల అభివృద్ధికి కృషి చేస్తానని కుల పెద్దలందరికీ కృతజ్ఞతలు జేస్తూ, నాకు ఇచ్చిన బాధ్యతను నిస్వార్థంగా, సమర్థవంతంగా నిర్వహిస్తానని వలిగొండ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ గంజి నారాయణ ,దొంత శంకరయ్య ,ఐటి పాముల ప్రభాకర్, ఐటిపాముల కుమార్, , గంజి బాలనరసింహ, గర్దాసు నరసింహ , మిరియాల భాస్కరు రాపోలు శ్రీను, మిర్యాల వెంకటేశం, వంగరి రమేష్, మిరియాల శీను, రచ్చ మధు,రాపోలు సుధాకర్, పారుపల్లి నరసింహ,మరియు, మార్కండే అసోసియేషన్ సభ్యులు యువజన సంఘం సభ్యులు , పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోటరీ క్లబ్ నర్సంపేట సానిటరీ కిట్ల పంపిణీ




**ఖానాపూర్, సెప్టెంబర్ 10, తొవ్వ న్యూస్:**

మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకులపాఠశాలవజీనేపల్లిలోవిద్యార్థినిలకు రోటరీ క్లబ్ నర్సంపేటవారిచేసానిటరీకిట్లపంపిణీకార్యక్రమం మరియు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది .నర్సంపేట రోటరీక్లబ్ వారిచే నంద్యాల కృష్ణారెడ్డి ఆర్థిక సహకారంతో సానిటరీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన జరిగినది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ మంచి కార్యక్రమం క్లబ్ వారు నిర్వహించారని అభినందించడం జరిగింది. అట్లాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వ్యక్తిగతపరిశుభ్రతఅవసరమని విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.విద్యార్థుల కోసం క్లబ్ వారు చాలా కార్యక్రమాలు చేయాలని కోరారు. విద్యార్థులను పరీక్షించి మందులను పంపిణీ చేయడం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షులు బాదం రంజిత్ మాట్లాడుతూ క్లబ్ చేస్తున్న సేవలు లక్ష్యాలు వివరించడం జరిగింది. తర్వాత విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఆర్థిక సహకారం అందించిన నంద్యాల కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలోపల్లె డాక్టర్ సునీత రోటరీ క్యాన్సర్ అవేర్నెస్ జోనల్ చైర్పర్సన్ ఇరుకు కోటేశ్వరరావు సెక్రెటరీశ్రీరామ్కిరణ్చకిలంకృష్ణమూర్తి గుడి పూరి పవన్ కుమార్ మరియు పాఠశాల నర్సింగ్ ఆఫీసర్ శిరీషహెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్ జ్యోతి ఆశా భవాని మొదలగు వారు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్ నిర్వహణ

## డాక్టర్ .జ్యోతి



ఖానాపూర్, సెప్టెంబర్ 10, తొవ్వ న్యూస్:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు డెంగ్యూ కేసుల మరియు సీజనల్ వ్యాధులగురించిబుధరావుపేటలో మరియు మంగళ వారి పేట్ సబ్ సెంటర్ లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డెంగ్యూ మరియు మలేరియా రాపిడ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు ఇవ్వడం జరిగింది. దోమల నివారణ మందులు సబ్ యూనిట్ ఆఫీసర్ నందా పర్యవేక్షణలో తిమోఫాస్ మురికి నీటి గుంటలు సైడు కాలువలు మీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేయడం జరిగింది .ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండరని ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే పాటించాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని సాయంత్రం పూట వేపాకు పొగవేసుకోవాలని పాత టైర్లు ,కొబ్బరి చిప్పలుపగిలిన సీసాలుప్లాస్టిక్ కప్పులుటీ కప్పులు తొలగించాలని వారానికి ఒకసారి నీటిడబ్బాలుడ్రమ్ములనుశుభ్రపరచాలని కిటికీలు డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలని తెలియజేయడం జరిగింది ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలనిదోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ఏఎన్ఎంలు జ్యోతి,వినోదహెల్త్ అసిస్టెంట్గొడిశాల భాస్కర్,ఆశాలుభవాని, భారతమ్మ లలిత, శారద నీలా రఫీనా అనిత సునీత మరియు కార్యదర్శులు రజిత, బానొత్ దివ్య గ్రామపంచాయతీ సిబ్బందిసురేష్సంతోష్,పంతులుమొదలగువారుపాల్గొన్నారు.

# 28న జరిగే గీత కార్మిక సంఘం జిల్లా మహాసలు జయప్రదం చేయండి

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి అక్టోబర్ 10



చౌటుప్పల్ లో ఈ నెల 28న జరిగే కల్లుగీత కార్మిక సంఘం నాల్గవ జిల్లా మహాసభలకు గీత కార్మికుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు,మండల కార్యదర్శి ఎర్ర రవీందర్ పిలుపునిచ్చారు. స్థానిక రహదారి బంగ్లాలో జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ నిరంతరం గీత కార్మికుల పక్షాన పోరాడుతూ తాటి చెట్టు మీద నుండి పడి మరణించిన గీత కార్మికులకు ఎక్స్గ్రేషియా అందించాలని అదేవిధంగా ద్విచక్ర వాహనాలు గీతలకు బీమా అందివ్వాలని ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించి గ్రామాల్లో విచ్చల వేడిగా వెలసిన బెల్ట్ షాపులను రద్దు చేయాలని, సొసైటీలో సభ్యత్వం కలిగిన ప్రతి గీత కార్మికుడికి 50 సంవత్సరాలు నిండిన వారికి 4 వేల పెన్షన్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ లో జరిగే జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కునూరు మల్లేశం, మండల కోశాధికారి మునికుంట్ల లెనిన్, నాయకులు బాలగోని నరసింహ లగ్గోని యాదయ్య బోయపల్లి రామలింగయ్య,గుండు లింగయ్య, గిరికల శంకరయ్య,వీరమల్ల ముత్తయ్య,వీరమల్ల నరసింహ, ఆకిటి స్వామి, గోపగోని గోపాల్,నరసింహ,గోపగోని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.


# రెండు కేసులలో ఇద్దరు నిందితులు అరెస్ట్



**తొవ్వ,కేసముద్రం, అక్టోబర్ 10:** రెండు కేసులలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం.. గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ లైలాను నాలుగు సంవత్సరాల క్రితం గిర్ని తండాకు చెందిన భానోత్ వినోద్. (27) అను వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించడం జరిగిందని ఒక కుమారుడు అశ్విన్ తేజ్ (2) ఉన్నాడు. గత కొన్ని రోజులుగా భానోత్ వినోద్ అతని తల్లి బానోత్ కమిలి వినోద్ తాత అయిన బానోత్ రామకోటీలు అదనంగా ఐదు లక్షల కట్నం కావాలని వేధిస్తుండగా వేధింపులకు తట్టుకోలేక గత నెల 13న ఎలుకల మందు కూల్ డ్రింక్ లో కలుపుకొని త్రాగగా మహబూబాబాద్ లోని ధరణి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం గత నెల 19న హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లే క్రమంలో మార్గ మధ్యలో మరణించగా మృతురాలి భర్త వినోద్ అత్త కమిలి వినోద్ తాత రామకోటిలపై గత నెల 20న కేసు నమోదు చేయడం జరిగిందని , శుక్రవారం నిందితుడు భానోత్ వినోద్ ను మొహబ్బత్ డిఎస్పీ ఇన్ తిరుపతిరావు అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించడం అయినదని పేర్కొన్నారు. మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో కాలిబాట గురించి జరిగిన గొడవలో ఒక ఇద్దరు వ్యక్తులను కొట్టి గాయాల పరిచిన వ్యక్తి దాసరి కొమరమల్లు (40), కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి శుక్రవారం కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించనైనదని తెలిపారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి, కేసు నమోదు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 10**



రామన్న పేట మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందినా నల్ల శంకర్ తండ్రి యాదయ్య వయస్సు 22 , డ్రైవర్ గా పని చేసుకుంటూ ఉంటున్నాడు.తేదీ 10.10.2025 శుక్రవారం ఉదయం 06.00 గంటల సమయంలో తన ఇంటిలోని వంటగదిలో పైకప్పు కున్న ఇనుప పైపుకు చిరతో ఉరివేసుకొని చనిపోయాడు.మృతుడు ఒక అమ్మాయి తో ఫోన్ లో తరుచుగా మాట్లాడేవాడు అట్టి విషయంమై చనిపోయి ఉంటాడని పిర్యాదు రాగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు

# ఎన్నికల సంఘం తొందరపాటుతో కోట్ల రూపాయల్లో నష్టం.!

రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉండగా నోటిఫికేషన్ విడుదలపై వెల్లువెత్తుతున్న విమర్శలు.. ప్రభుత్వ పథకాల ప్రచారాలు, వాటికి సంబంధించిన ఆనవాళ్లను తొలగింపునకు కోట్ల రూపాయలు వృథా..ఎన్నికల ప్రక్రియలో భాగమైన ఆర్వోలు, ఏఆర్వోలు, పీవోలకు ఫిబ్రవరిలో రెండుసార్లు, ఇప్పుడు రెండు సార్లు ట్రైనింగ్ ఇచ్చారు. మళ్లీ ఎన్నికలు నిర్వహించినప్పుడు మరొకసారి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని. ఇలా దీనికి కూడా అదనపు ఖర్చు తప్పదని చెబుతున్న అధికారులు..ఒక్కో మండలంలో నామినేషన్ సెట్ల జిరాక్సులకు రూ.లక్షల్లో ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు రాష్ట్ర వ్యాప్తంగా లెక్కలు వేసుకుంటే రూ.కోట్లలో అవుతుందని చెబుతున్నారు. ఎన్నికలు ఎక్కువ రోజులు వాయిదా పడితే ఓటర్ జాబితా అప్ డేట్ చేసి మళ్లీ అప్పుడు కూడా జీరాక్స్ తీయాల్సి ఉంటుంది. అప్పుడు సైతం అదనపు ఖర్చు తప్పదు. ఇలా అనేక రకాలుగా ప్రజాధనం వృథా అయ్యాయని పలువురు అధికారులు చెబుతున్నారు



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చట్టం చేయాలి

### బీసీ సంఘాలు,పలు రాజకీయ పార్టీల డిమాండ్

యాదాద్రి జిల్లా: వలిగొండ : తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 10:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి, ఆర్ఎస్ఎస్ ల కుట్ర దాగి ఉందని వెంటనే పార్లమెంట్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండలో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో, విద్యాసంస్థలు బందు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బీఎస్పీ, టిడిపి పార్టీలు మద్దతుగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటు మరియు గవర్నర్ ఆమోదానికి పంపించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా వ్యవహరిస్తున్న గవర్నర్ బిల్లుపై సంతకం చేయకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా అడ్డుకోవడం జరిగిందని ఈ విషయాన్ని మొత్తం సమాజం అర్థం చేసుకోవాలన్నారు ఒకవైపు బిజెపి అసెంబ్లీలో బీసీల బిల్లుకు మద్దతునిస్తూనే మరోవైపున ఆర్ఎస్ఎస్ కనుసనల్లో కొనసాగుతున్న కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వం బిసి బిల్లుకు ఆమోదం లభించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండా కుట్రపూర్వంగా వ్యవహరిస్తుందన్నారు బిజెపి ద్వంద వైఖరిని బీసీ ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరు తెలంగాణ బిజెపి ఎంపీలతో పాటు మొత్తం ఎనిమిది మంది ఎంపీలు బీసీ 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో కనీసం మాట్లాడకుండా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు కేంద్ర ప్రభుత్వంపై బిజెపి ఎంపీలు కాంగ్రెస్ 8 మంది ఎంపీలతో కలిసి పార్లమెంట్లో ఆందోళన చేయాలని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ బిల్లుకు ఆమోదం తీసుకొచ్చే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ పోరాటాన్ని గ్రామ గ్రామాన విస్తరింప చేయాలని బీసీ ప్రజలందరినీ ఐక్యం చేసి 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బిఎస్.పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,మండల నాయకులు చెరుకు శివయ్య, చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్, సలిగంజి బిక్షపతి,మాల మహానాడు సంఘం జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి,బత్తిని రవీందర్,పలు బీసీ సంఘాల నాయకులు బత్తిని లింగయ్య,కొండూరు భాస్కర్,కాసుల పెద్దులు,బొడిగె బ్రహ్మయ్య, లింగస్వామి,బత్తిని నగేష్, గంగాపురం బుచ్చిబాబు, గర్దాసు మనోహర్, సుద్దాల సాయికుమార్,కొండూరు సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి లో ఘనంగా పోషణ మాసోత్సవాలు...

తొవ్వ,కేసముద్రం,అక్టోబర్. 10:



మండలం లోని ఉప్పరపల్లి రైతు వేదిక లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీడీఓ క్రాంతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతలు, పిల్లలు మంచి పౌష్టిక ఆహారం ప్రతిరోజు తీసుకోవాలన్నారు.సూపర్వైజర్ దుర్గా వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు. ప్రతిరోజు ఆకుకూరలు పండ్లు కూరగాయలు తీసుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుంది మరియు ఏఎన్ఎం వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి రంజిత్ మాట్లాడుతూ ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పడం జరిగింది మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపాలని తలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే. దుర్గ ,ఏఎన్ఎం రాని, పంచాయతీ కార్యదర్శి రంజిత్ ,నాగార్జున అంగన్వాడి టీచర్లు, ఆశాలు తల్లులు చూశారా బాలికలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## 69వ రాష్ట్ర స్థాయి 19 సం. ల లోపు బాల బాలికల క్రీడోత్సవాలు ప్రారంభించిన

## డా. జాటోత్ ప్రమిళ-రామచంద్రు నాయక్

తొవ్వ, నర్సింహులపేట, అక్టోబర్. 10



మండలం లోని కొమ్ములవంచ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహణ కమిటీ చేర్మెన్ తోట సురేష్, వైస్ చేర్మెన్ చంద్రబాను ఆధ్వర్యంలో 69వ రాష్ట్ర స్థాయి 19 సం. ల లోపు బాల బాలికల కబడ్డీ సెలక్షన్, కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోర్నకల్ శాసనసభ్యులు డా. రామచంద్రు నాయక్ సతీమణి డా. ప్రమిళ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. ఎస్ జి ఎఫ్ ఐ మహబూబాబాద్ సెక్రెటరీ గండి సత్యనారాయణ క్రీడా పతాకాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మెదక్, నల్గొండ, హైదరాబాద్ మొదలగు వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేసి అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం క్రీడోత్సవాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ తోట సురేష్ మండల విద్యా వనరుల అధికారి రామ్మోహన్రావు ఎస్ఎఫ్ఐ మోహబాత్ జిల్లా కార్యదర్శి గండి సత్యనారాయణ డివైఎస్ఓ అధికారిని మహబూబాబాద్ జిల్లా ఓ జ్యోతి ప్రో కబడ్డీ క్రీడోత్సవాల పర్యవేక్షకులు మాధవి బండారి, మహబూబాద్ జిల్లా మాజీ ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ వెంకటరత్నం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహులపేట పిడి డి ఎస్ శంకర్ నాయక్, నిర్వహణ కమిటీ సెక్రెటరీ వరప్రసాద్, వివేరా చైర్మన్ ఉపేందర్, దొనికెన లక్ష్మయ్య, పైదం మల్లయ్య, రాజశేఖర్, దత్రు నాయక్, అమీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ రైల్వే హాస్పిటల్ లో మెరుగైన వసతులు కల్పించాలి

### మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ వినతి

తొవ్వ ,,మహబూబాబాద్ అక్టోబర్ 09:



డోర్నకల్ రైల్వే హాస్పిటల్ లో మెరుగైన వసతులు కల్పించాలి PCMD నిర్మల రాజారామ్ DRM గోపాల కృష్ణన్ CMS నారాయణ స్వామి గార్లకి మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్ డోర్నకల్ బ్రాంచ్ సెక్రెటరీ అంజయ్య ఆధ్వర్యంలో డోర్నకల్ రైల్వే హాస్పిటల్ పునఃప్రారంభోత్సవం సందర్భంగా వినతి పత్రం అందజేశారు. సుమారు 10 వేలకు పైగా ఉద్యోగులు పెన్షనర్స్ ల కుటుంబాలు 400 లకు పైగా హై రిస్క్ వర్క్ చేసే లోకో పైలెట్లు, C&W ఉద్యోగులు డోర్నకల్ రైల్వే హాస్పిటల్ పరిధిలో కలరు కావున మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో డోర్నకల్ రైల్వే హాస్పిటల్ లో క్రింది వసతులు కల్పించాలని కోరడం జరిగింది



1.డోర్నకల్ హాస్పిటల్ లో ల్యాబ్ సౌకర్యం ఏర్పాటు చేయగలరు

2.ప్రమాదం జరిగిన సమయంలో ఏమర్జెన్సీగా తీసుకునేందుకు ట్రాలీ ఎక్స్ రే సౌకర్యం ఏర్పాటు చేయగలరు

3.ఎలుగురు నుండి కొండపల్లి వరకు,BDCR సెక్షన్ కారేపల్లి సెక్షన్ మఠంపల్లి సెక్షన్ ఉద్యోగులు నిత్యం PME కొరకు కాజీపేట వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది ఇక్కడే PME పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయించగలరు

4.హాస్పిటల్ వచ్చే రోగుల సౌకర్యార్థం RO వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించగలరు

5.హాస్పిటల్ లో రోగులకు మెరుగైన వైద్య సేవల కొరకు అదనపు స్టాఫ్ ఏర్పాటు చేయగలరు

6.మహిళ ఉద్యోగుల వైద్యం కొరకు వీక్లీ మహిళ గైనకాలజీ డాక్టర్ ను ఏర్పాటు చేయించగలరు

7.డోర్నకల్ రోగుల కొరకు గుండె, న్యూరో, అర్తో డాక్టర్లు నెలకొక సారి Op సౌకర్యం ఏర్పాటు చేయించగలరు

8.డోర్నకల్ హాస్పిటల్ పరిధిలో అత్యవసర పరిస్థితిలో అంబులెన్సు సౌకర్యం లేదు కావున తక్షణమే అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయించగలరు 9.హాస్పిటల్ లో గుండె జబ్బులు, షుగరు, \ENTసంబందించిన మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడగలరు,

## న్యాయాన్ని కాపాడండి .. రిజర్వేషన్లు అమలు చేయండి -

### పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్

తొవ్వ హనంకొండ ,అక్టోబర్ 09:



భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రజలందరికి సామాజిక,ఆర్థిక, రాజకీయ న్యాయం అందాలని ప్రవచించిన అత్యున్నత న్యాయ స్థానాల్లో నియమితులైన న్యాయమూర్తుల్లో సామాజిక న్యాయం కొరవడి అట్టడుగు వర్గాలకు న్యాయం జరగడంలేదని పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. ఈ రోజు కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రం ప్రాంగణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 38(1)వ అధికరణ ప్రజలందరి సంక్షేమాన్ని కోరిందని,78సంవత్సరాలుగా సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రభుత్వం రాజ్యాంగంలోని 285 (ఏ) సవరించి తెచ్చిన జీవో నెం '9' పై రెండు రోజులు వాదోపవాదనలు విని కొన్ని వర్గాలు మాత్రమే దైవాంశ సంభూతులుగా వర్ధించి,8శాతం లేని అగ్రవర్ణాలకు అనుకూలంగా హైకోర్టు 'స్టే' ఇచ్చి బీసీలకు రాజ్యాధికారం దూరం చేసే ప్రయత్నం చేసిందని అన్నారు, బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్న రాజకీయ పార్టీలకు ప్రజాక్షేత్రంలో శిక్షించే రోజులు దగ్గరపడ్డాయని మండిపడ్డారు.ఇప్పటికైనా గవర్నర్ ను ఒప్పించే బాధ్యత బీజేపీ తీసుకొని,రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్,పాస్ నాయకులు రుద్రోజు శ్యాం సుందర్, కర్ణకంటి సత్యనారాయణ, గుడాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు .

### ఖైరతాబాద్ పీసీసీ అబ్జర్వర్ గా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

హైదరాబాద్:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుల నియామక కసరత్తు వేగవంతమైంది.ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి వివిధ జిల్లాలకు పీసీసీ అబ్జర్వర్లను నియమించారు.ఇందులో భాగంగానే పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని ఖైరతాబాద్ జిల్లా పీసీసీ అబ్జర్వర్ గా నియమించారు.ఈ నెలాఖరులోగా అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది..

# కాంగ్రెస్ 420 హామీల్లానే

# 42 శాతం బిసి రిజర్వేషన్లు డ్రామా....

## కావాలనే బిసిలను మోసం చేసి డ్రామాలా ?.... హైకోర్టు గుబగుయ్యుమనేలా బిసి తీర్పు!



## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

కాంగ్రెస్ 420 హామీల్లానే ఈ 42 శాతం బిసి రిజర్వేషన్లు డ్రామా ఉందని ఈ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి పాలన తెలియడం లేదని రాజ్యాంగం పై అసలు అవగాహన లేదని . మంత్రులు కూడా అట్లానే ఉన్నారని కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిదని .మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య , మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు శంకర్ నాయక్ సతీష్ అన్నారు , శుక్రవారం బిసి రిజర్వేషన్ పై హైకోర్టులో వచ్చిన తీర్పు పై అదేవిధంగా ఆగిన స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ చేసిన బిసి రాజకీయ డ్రామాలా అంశంలో మాట్లాడుతూ మీ తుపాకి రాముని కథలు ప్రజలకు అర్థం అయినాయని పొద్దుగాల లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుడు తప్పా ఈ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి ఏం చేసిండో ప్రజలకు చెప్పాలని , ఆరు గ్యారెంటీలు అని ఏఒక్క గ్యారెంటీ సక్కంగా అమలుచేయలేదని అన్నారు. ముఖ్యంమత్రి బ్రొకర్ మాటలు గతంలో ప్రజలు నమ్మారు కాని కోర్టులు నమ్మలేదు కాబట్టే హైకోర్టు గూబ గూయ్యిమనిపించిందని ఎద్దేవా చేశారు , రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదు. ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారని ఏ ఒక్క మంత్రి కూడా నియోజకవర్గంలో తిరగడం లేదని ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకొలేక కొత్త డ్రామాకి తెరలేపినారని అన్నారు

స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపింది మేము బిసిల కోసం అన్ని చేశాం అని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నింది. 55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు పట్టించుకోలేదు ? తూతూ మంత్రంగా జివో ఇచ్చి ఎన్నికలు నిర్వహించలేకనే ఇదంతా డ్రామా. నిజంగా బిసిల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి. దానికి మేమంతా కలిసి వస్తాం.అయినా ఈ రేవంత్‌రెడ్డికి బిసిల పట్ల ప్రేమ ఉంటే నిలవదు అని తెలిసిన కూడా జివో ఇచ్చేవాడా ?అని ప్రశ్నిచారు ,ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అయింది అధికారంలోకి వచ్చి బిసిలకి ఏం చేసిందన్నారు ? బిసి బంధు బందు పెట్టింది, బిసి ముదిరాజ్ గంగపుత్ర సోదరులకు చేప పిల్లల పంపిణీ చేశామని , నాయి బ్రాహ్మణ, రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు పెట్టింది. గొల్లకురుమలకు గొర్రెలు బందు పెట్టి ఇంకా ఏదో బిసిల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తుంది. ఆనాడు ఈ రేవంత్‌రెడ్డి ఏమన్నారు. అసలు రాష్ట్రాలకి రిజర్వేషన్ల అధికారం ఇవ్వడం నేరం అడుగితే జైల్లో పెట్టాలన్న అనలేదా ఇప్పుడు ఏ జైల్లో ఎవరిన్ని పెట్టాలి. 42 శాతం బిల్లు గవర్నర్ ఆమోదం పొందకుండా ఎన్నికలకు పోవటమే ఒక తెలివి తక్కువ పని అని ఈ రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బిహర్ లో ఎన్నికలు ఆగిపోయాయి, మహరాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయి. ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేకుండా ఎలా నోటిఫికేషన్ ఇచ్చారు అని ప్రశ్నించారు , అయినా కూడా ఈ రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందకుండా ఎన్నికలు నిర్వహించి, మళ్లీ ఆ ఎన్నికలు రద్దు అయితే నష్టపోయేది బీసీ బిడ్డలు కాదా ? అంటే బిసిలను ఆర్థికంగా నష్టపరచడమే మీ ప్రభుత్వ ధ్యేయమా ?అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో , మరియు వర్ధన్నపేట నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ %d% సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతాం

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తొవ్వ ,అక్టోబర్ 10:

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ కు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు రామ్ కోటి 350 మంది అనుచరులతో కలిసి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అన్నారు. అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతామని తేల్చిచెప్పారు. జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది.. అదే సమయంలో పిడికిలెత్తి పోరాటం చేయాల్సి కూడా ఉంటుందన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లిన గర్భిణులకు కేసీఆర్ కిట్ తో పాటు ఆర్థిక సాయం అందించేవారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది బంద్ అయ్యిందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదని.. ఏడాదిక 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని మనం కొట్లాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచ్చారి తదితరులు పాల్గొన్నారు.





### బీసీ రిజర్వేషన్ల సాధనపై సమాలోచనలు

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ నాయకులు, యూపీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, జీవో 9 పై హైకోర్టు స్టే, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గెజిట్ జారీ చేయడం సహా పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో బీసీ నాయకులు లేవనెత్తిన వివిధ అంశాలపైనా సమావేశంలో చర్చించారు. అందరి అభిప్రాయాల మేరకు ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయానికి వచ్చారు.

# మోడల్ స్కూల్ అనంతారం పాఠశాలకు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచే ఎన్ఎంఎంఎస్ బుక్స్ అందజేత..

తొవ్వ ,మహబూబాబాద్ ,అక్టోబర్ 10:

తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ అనంతారం పాఠశాల , నందు ఎన్.ఎం.ఎం.ఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలనుశు క్రవారం అందించారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రావు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణ మూర్తి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ,ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉద్దేశంతో స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను మరియు వారికి కావాల్సిన కనీస సౌకర్యాలను అందిస్తున్నామని దాని ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఎందరో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సేవలను పొంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అదే విధంగా ఈ విద్యార్థిని విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలోకి చేరుకోవాలని సంకల్పంతో అందజేయడం జరిగిందని దానిని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మరియు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సోసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు యాకుబ్ శ్రీనివాస్ గారు,విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

